తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
శనివారం
25 అక్టోబర్ 2025
పేజీలు : 10
Follow :

# పకడ్బందీగా..
# ధాన్యం కొనుగోలు

- వరి ధాన్యం కొనుగోలుపై శిక్షణా కార్యక్రమం
- జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్ నగర్ బ్యూరో 24(జనం సాక్షి):** వానాకాలం సీజన్ వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో ధాన్యం కొనుగోలు పై వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇంచార్జిలు, ఐకె.పి. ఏ.పి. ఎం.లు, సిసిలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల మానిటరింగ్ అధికారులు, కార్యదర్శులు, పాయింట్ ఇంచార్జిలు వ్యవసాయ శాఖ ఏ.డి.లు, ఏ.ఈ.ఓ.లు, ఏ.ఓ.లు,రైస్ మిల్లర్‌లకు శిక్షణా కార్యక్రమం నిర్వహిం చారు. శిక్షణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ వారం రోజుల్లో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించనున్న దృష్ట్యా కొనుగోలు కేంద్రాల ఇంచార్జిలు కొనుగోలు ప్రక్రియలో చేపట్ట వలసిన జాగ్రత్తలు, సూచనలు ఆయా శాఖల అధికారులు తెలిపిన విధంగా తప్పని సరి పాటించాలని కలెక్టర్ సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో నీడ కల్పించేలా టెంట్,త్రాగు నీరు,కనీస సౌకర్యాలు కల్పించాలని అన్నారు జిల్లాకు 45 ఆటోమేటిక్ ప్యాడి క్లీనర్‌లు వారం రోజుల్లో రానున్నాయని తెలిపారు. రైతులు ఆరబోసి తాలు, లేకుండా నిర్ణీత తేమ శాతం ఉన్న ధాన్యం తీసుకువచ్చేలా నాణ్యతా ప్రమాణాల గురించి వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. నాణ్యతా ప్రమాణాలు, నిర్ణీత తేమ శాతం ఉన్న ధాన్యంను మాత్రమే కొను గోలు కేంద్రాల నిర్వాహకులు కొనుగోలు చేయాలని స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రంలో ఎటువంటి ఒత్తిళ్లు లేకుండా రైతులకు నాణ్యత ప్రమాణాలు తేమ శాతం ఉన్న ధాన్యం కు సీనియారిటీ ప్రకారం టోకెన్‌లు జారీ చేయాలని ఆదేశించారు .ధాన్యం కొనుగోలు చేసిన రైతుకు కొనుగోలు పత్రం జారీ చేయాలని, కొనుగోలు పత్రం తీసుకున్న రైతులు ఎట్టి పరిస్థితుల్లో మిల్లర్ వద్దకు వెళ్లవద్దని తెలిపారు. కొనుగోలు పత్రం లో సూచించిన విధంగా మాత్రమే ధాన్యం ఆలస్యం చేయకుండా మిల్లర్‌లు దిగుమతి చేసుకోవాలని అన్నారు.ధాన్యం కొనుగోలు సీజన్ పూర్తి అయ్యే వరకు కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు,వివిధ శాఖల సిబ్బంది సమన్వయంతో కొనుగోళ్లు ఎటువంటి సమస్యలు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. వాతావరణ పరిస్థితులపై రైతులకు వ్యవసాయ అధికారులు తెలియ చేయాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో వర్షంలో ధాన్యం తడవకుండా మిగతా 2లో..



## కర్నూలు బస్సు ప్రమాద బాధితులకు సహాయక చర్యలు

### గద్వాల జిల్లా కలెక్టర్ సంతోష్

**గద్వాల నడిగడ్డ,అక్టోబర్ 24 (జనం సాక్షి)**
కర్నూలు జిల్లా కల్లూరు మండలం చిన్నటేకూరు గ్రామ సమీపంలో శుక్రవారం తెల్లవారుజామున జరిగిన ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ప్రమాద ఘటనలో మృతిచెందిన, క్షతగాత్రుల కుటుంబ సభ్యులకు అవసరమైన సహాయక చర్యలు చేపట్టినట్లు జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ తెలిపారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం ఉదయం గద్వాల జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు తో కలిసి ప్రమాద ఘటన స్థలాన్ని కలెక్టర్ పరిశీలించారు. హైదరాబాదు నుంచి బెంగళూరు బయలుదేరిన కావేరి ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులో మొత్తం 41 మంది ప్రయాణికులతో పాటు డ్రైవర్, క్లీనర్ ఉన్నట్లు తెలిసిందన్నారు. ఈ ఘటనలో 20 మంది ప్రయాణికులు మృతి చెందినట్లు ప్రాథమికంగా తెలిసిం దన్నారు. వైద్య సిబ్బంది బస్సులోని మృత దేహాలను వెలికి తీసి పోస్టుమార్టం నిమిత్తం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు చెప్పారు. క్షతగాత్రులు కర్నూలు ప్రభుత్వా సుపత్రితో పాటు పలు ప్రైవేట్ ఆస్పత్రిలోనూ చికిత్స పొందుతున్నట్లు తెలిపారు. పోస్టు మార్టం నివేదికను బట్టి మృతదేహాలను వారి కుటుంబ సభ్యులకు అప్పగించడం జరుగుతు ందన్నారు. బస్సులో తెలంగాణ నుంచి 13 మంది, ఆంధ్రప్రదేశ్ నుంచి 12 మంది, ఇతర రాష్ట్రాల నుంచి మిగతావారు ప్రయాణి స్తున్నట్లు ప్రాథమిక సమాచారం మేరకు తెలిసిందన్నారు. కర్నూలు జిల్లా యంత్రాం గానికి జోగులాంబ గద్వాల జిల్లా పోలీస్, అధికార యంత్రాంగం పూర్తి సహాయ, సహకారాలు అందించడమే కాక మిగతా 7లో..

## క్యాన్సర్ వ్యాధి నివారణకు చర్యలు తీసుకోవాలి

### కలెక్టర్ సిక్తా పట్నాయక్



**నారాయణపేట జిల్లాబ్యూరో అక్టోబర్ 24జ(నం సాక్షి):** క్యాన్సర్ వ్యాధి నివారణకు తగు చర్యలు తీసు కోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ వైద్యాధికా రులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం కోస్గి పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో బసవ తారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్, రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించి ప్రారంభించారు. ఉదయం 9 గంటల ప్రారంభం అయినా క్యాన్సర్ స్క్రీనింగ్ మిగతా 2లో..



## ఏళ్ల నాటి కల సహకారం

- ఎమ్మెల్యే మేఘారెడ్డి ప్రత్యేక కృషి
- జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయ నిర్మాణానికి క్యాబినెట్ ఆమోదం

**వనపర్తి బ్యూరో అక్టోబర్ 24 జనంసాక్షి :**
ఎన్నో ఏళ్ల నాటి వనపర్తి కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయ సొంత భవన నిర్మాణ, కల నేడు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ప్రత్యేక చొరవ వలన సహకారం అయింది. ఎంతో ఘనచరిత్ర గల కాంగ్రెస్ పార్టీకి ఇప్పటివరకు జిల్లా కార్యాలయం లేకపోవడంతో, చెలించిపోయిన ఆయన తాను ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన, వెంటనే పార్టీ జిల్లా కార్యాలయం నిర్మాణం మిగతా 2లో..

## రాష్ట్ర సరిహద్దులో పోలీసుల మెరుపు దాడి

### 11 గురు పేకాటరాయుళ్ల అరెస్ట్, - రూ:1.80 లక్షల నగదు స్వాధీనం



**న్యాల్ కల్, అక్టోబర్ 24 (జనం సాక్షి) :**
తెలంగాణ – కర్ణాటక సరిహద్దు, న్యాల్ కల్ మండలంలోని రాజోళ గ్రామంలో పోలీసులు మెరుపు దాడి చేశారు. నమ్మదగిన సమాచారం మేరకు శుక్రవారం అర్ధరాత్రి మండలంలోని హద్నూర్ ఎస్సై సుజిత్.. పోలీసుల బృందంతో కలిసి దాడిచేశారు. గ్రామ శివారులోని జర్నప్ప వ్యవసాయ క్షేత్రం, చెరుకుతోటలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 11గురు పేకాట రాయుళ్లు.. జూదం ఆడుతుండగా పట్టుకున్నారు. వారి వద్దనుండి రూ:1.80 లక్షల నగదుతో పాటు 52 పేక ముక్కలను స్వాధీనం చేసుకున్నారు.



## పకడ్బందీగా.. ధాన్యం కొనుగోలు

టార్పాలిన్‌లు సిద్ధంగా ఉంచుకో వాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రంకు తీసుకు వచ్చిన వెంటనే ఓ.పి.ఎం.ఎస్.లో రైతు వివరాలు అప్ లోడ్ చేయాలని అన్నారు. హార్వెస్టర్ యజమానులతో సమావేశం జరిపి వారికి ఆర్.పి.ఎం 18 నుండి 19 వరకు ఉండేలా,ఇతర సూచనలు తెలుపాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో ఎటువంటి అవకతవకలు పాల్పడిన, నిర్లక్ష్యం వహించిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ రెడ్డి, డి.ఆర్.డి.ఓ నర్సింహులు, జిల్లా సహకార అధికారి శంకరాచారి, పౌర సరఫరాల సంస్థ డి.ఎం.రవి నాయక్, జిల్లా పౌర సరఫరాల అధికారి గంప శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వెంకటేష్, జిల్లా ఉద్యాన శాఖ అధికారి వేణుగోపాల్, జిల్లా మార్కెటింగ్ అధికారి బాలమణి,సహకార ఆడిట్ అధికారి టైటస్ పాల్ తదితరులు పాల్గొన్నారు.

## చలో బీసీల గర్జనను విజయవంతం చేయండి



**మాగనూరు అక్టోబర్ 24 (జనం సాక్షి) :** బిసి గర్జనను విజయవంతం చేయాలని బీసీ గర్జన అధ్యక్షులు కెవి నరసింహ కోరారు. శుక్రవారం మండలంలోని కోల్పూర్ గ్రామ పంచాయతీ దగ్గర ఈనెల 29న మక్తల్ పట్టణంలోని రాయల్ ఫంక్షన్ హాల్‌లో జరిగే చలో బీసీల గర్జన కార్యక్రమ కరపత్రంను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీల జనాభా ఆధారం గా 42% వెంటనే అమలు పరచాలని అన్నారు. బీసీలు అంత ఏక తాటిపైకీ రావాలని పిలుపునిచ్చారు, బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వలేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వాకిటి దత్తు, బంగి రఘు, గొల్ల రంగప్ప ,బంగి అంజప్ప, నాకిని తిమ్మప్ప, గొల్ల శివరాజ్, కుర్వ తిమ్మప్ప, కమ్మరి నారాయణ ,నింగప్ప, తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ దేవాలయంలో కార్తీక పూజలు

**నాగర్ కర్నూల్, అక్టోబర్ 24(జనంసాక్షి):** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ట్యాంక్ బండ్ పక్కనగల హనుమాన్ దేవాలయంలో కార్తీకమాసం సందర్భంగా ప్రతిరోజు సాయంత్రం ఏడు గంటలకు ఆకాశ దీపోత్సవం, తదుపరి ప్రత్యేక కార్తీక పూజలు, భజనలు రాత్రి 9 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు ఎనమండ్ల రాజేశ్వర్ శర్మ తెలిపారు. ఉదయకాలంలో సామూహిక కార్తీకదీపారాధన, సాయంత్రం కార్తీక దీపారాధన, ఆకు పూజలు, సింధూర పూజలు, పరమశివునికి అభిషేకాలు, అర్చనలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రత్యేక భజన కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు ఏలిమే ఈశ్వరయ్య, మిడిదొడ్డి పాండు, శివశంకర్, హనుమాన్ భజన మండలి సభ్యులు జంగిటి బుచ్చయ్య, జగన్, వెంకటేశ్వరరావు, చంద్రకళ సరోజ, లక్ష్మి, విద్యావతి, తిమ్మాజిపేట రాములు, సత్యమ్మ, లక్ష్మమ్మ భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబాన్ని పరామర్శ

### బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు - కానుగుల జోగయ్య

**వెల్దండ అక్టోబర్ 24 (జనంసాక్షి) :** వెల్దండ మండల కేంద్రానికి చెందిన సింగరాజు వెంకటయ్య అనారోగ్యంతో మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కానుగుల జోగయ్య మృతుడి కుటుంబాన్ని పరామర్శించి పూలమాలతో నివాళులు అర్పించారు. కుటు ంబాన్ని అధర్య పడకుండా ధైర్యంగా ఉండా లని మనోధైర్యాన్ని అందించారు. ఈ కార్యక్ర మంలో బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు సిర్సనగండ్ల శేఖర్,కట్ట అనిల్ కుమార్,బిట్టి వెంకటేష్, బిట్టి సైదులు, కొప్పు నరసింహ, బిట్టి గోపాల్, మక్కపల్లి యాదగిరి, నాగిళ్ల శివరాజ్, శేఖర్ తదితరులు ఉన్నారు.



## ఏళ్ల నాటి కల సహకారం

కోసం స్థల పరిశీలన చేసి సంబంధించిన ప్రతి పాదనలను ముఖ్యమంత్రి, దృష్టికి, సంబంధిత శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. తన అభ్యర్థనకు స్పందిస్తూ వనపర్తి పట్టణ శివారు రాజపేట లోని 73/2 సర్వే నెంబర్ లోని 1 ఎకరం భూమిని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయ నిర్మాణానికి కేటాయిస్తూ క్యాబినెట్ ఆమోదం తెలిపినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. త్వరలోనే 73/2 సర్వే నెంబర్లో గల స్థలంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాల యంకు సంబంధించిన పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయ నిర్మాణానికి సంబంధించి సహకరించిన జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవికి, ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.

## క్యాన్సర్ వ్యాధి నివారణకు చర్యలు తీసుకోవాలి

శిబిరానికి నిపుణులైన వైద్యు లచే క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిం చడానికి ఆరోగ్య విద్య కౌన్సెలింగ్, మహిళల కు పీఏపీ స్మెర్, క్లినికల్ బ్రెస్ట్ ఎగ్జామి నేషన్, మామోగ్రఫీ, అల్ట్రాసౌండ్ మెడ,అల్ట్రాసౌండ్ ఉదరం పెల్విస్,సోనో మామోగ్రఫీ, డిజిటల్ ఎక్స్ రే ఛాతీ,నోటి పరీక్షలన్ని నిపుణులైన వైద్యుల క్లినికల్ ప్రిస్క్రిప్షన్ ప్రకారం నిర్వహి ంస్తరన్నారు. క్యాన్సర్ వ్యాధిని ముందస్తుగా గుర్తిస్తే పూర్తిగా నయం చేయవచ్చని, క్యాన్సర్ స్క్రీనింగ్ అనేది మన ఆరోగ్యాన్ని కాపా డుకునే ముందస్తు జాగ్రత్త అని ఆమె తెలిపారు.ఎలాంటి లక్ష ణాలు కనిపించకపో యినా క్యాన్సర్‌ను ముందస్తుగా గుర్తించడా నికి ఈ స్క్రీనింగ్ దోహదపడుతుందని అన్నారు. ఈ క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. కాగా ఈ శిబిరంలో మొత్తం 326 మందికి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేసుకోగా వారిలో 220 మహిళలు,106 మంది పురు షులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో బసవతా రకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ రీసెర్చ్ ఇన్స్టూట్ డాక్టర్లు, సిబ్బంది, డాక్టర్ మల్లికార్జున్, డిఎంఎచ్ఓ డాక్టర్ జయచంద్ర మోహన్ డాక్టర్ అనుదీప్, తహసీల్దార్ బక్క శ్రీనివాస్, ఎంపిడిఓ శ్రీధర్ ఆయా సబ్ సెంటర్‌ల వైద్యులు అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

### కూతుర్ని బెంగళూరు పంపేందుకు వెళ్లి

## తల్లి కూతురు సజీవ దహనం

### మెదక్ జిల్లా శివాయపల్లిలో విషాదం





**మెదక్ జిల్లా బ్యూరో, అక్టోబర్ 24 (జనం సాక్షి):** ఏపీలోని కర్నూలు ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు దగ్ధం దుర్ఘటనలో మెదక్ జిల్లాకు చెందిన తల్లి కూతురు దుర్మరణం చెందారు. తెల్లవారుజామున జరిగిన ప్రమాదంలో మెదక్ జిల్లా మెదక్ మండలం శివ్వాయిపల్లి గ్రామానికి చెందిన సుధారాణి(43), ఆమె కుమార్తె చందన(23)లు సజీవ దహనం అయ్యారు. మెదక్ మండలం శివ్వాయిపల్లికి చెందిన ఆనంద్ గౌడ్ దుబాయ్‌లో ఉద్యోగరీత్యా స్థిరపడ్డాడు. ఆనంద్ గౌడ్‌కు పాపన్నపేట కు చెందిన సుధారాణికి వివాహం జరిగింది. వీరికి కుమారుడు శ్రీవల్లభ్ గౌడ్, కుమార్తె చందన(23) ఉన్నారు. కుమారుడు అలహాబాద్ లో విద్యను అభ్యసిస్తున్నాడు. కుమార్తె చందన బెంగుళూరులో సాఫ్ట్ వేర్ ఉద్యోగం చేస్తూ అక్కడే ఉంటుంది. ఆనంద్ గౌడ్, సుధారాణిలు దుబాయ్ లో ఉంటూ అప్పుడప్పుడు వచ్చి పోతుంటారు. పాపన్నపేటలో ఉన్న తల్లిదండ్రుల ఇంటికి సుధారాణి భర్త రెండు రోజుల క్రితం ఆనంద్ గౌడ్, వల్లభ గౌడ్ వెళ్లిపోగా సాయంత్రం సంధ్యారాణి, చందనలు చింతల్ నుంచి ప్రైవేట్ బస్సులో బెంగళూరు బయలుదేరారు. కూతురు చందనను బెంగుళూరులో దింపివేసి అక్కడ నుంచి దుబాయ్ వెళ్లేందుకు సంధ్యారాణి అన్ని ఏర్పాట్లు చేసింది. కానీ తెల్లవారుజామున అగ్ని రూపంలో వచ్చిన మృత్యువు ఆ తల్లి కూతురులిద్దరిని సజీవ దాహనం చేసింది. బస్సు ప్రమాదంలో 20 మందికి పై మృత్యువాత పడగా అందులో మెదక్ జిల్లా మెదక్ మండలం శివ్వా యి పలికి చెందిన తల్లి కూతురు ఉండడంతో ఆ గ్రామంలో తీవ్ర విషాదం అలుకుంది. విదేశాల్లో ఉన్న అప్పుడప్పుడు కుటుంబీకులు పలకరించేందుకు వచ్చి వెళ్లే ఆనంద్ కుటుంబం ఇలా ప్రమాదంలో మృతి చెందడంతో పలువురు కన్నీరు పెట్టుకున్నారు. పాపన్నపేటకు చెందిన మాజీ సర్పంచ్ గురుమూర్తి సోదరి సంధ్యారాణి మృతి చెందడంతో ఆ గ్రామంలో కూడా విషాదం అలుముకుంది.

# డ్రగ్స్‌పై అవగాహన



**కెజిబివి విద్యార్థులకు డ్రగ్స్‌పై అవగాహన**

**నర్వ అక్టోబర్ 24(జనంసాక్షి):** నర్వ మండలకేంద్రంలో పోలీస్ సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో డ్రగ్స్‌పై అవగాహన కార్యక్రమం వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని నర్వ ఎస్సై రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై రమేష్ మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడంతో పాటు, యువతలో పెరుగుతున్న డ్రగ్స్ వ్యసనాన్ని అరికట్టే దిశగా అవగాహన అవసరమని చెప్పారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండి సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలని సూచించారు. డ్రగ్స్ నివారణలో పోలీసుల పాత్ర, విద్యార్థులు మాదకద్రవ్యాల నుండి ఎలా దూరంగా ఉండలి అనే అంశంపై నిర్వహించిన వ్యాస రచన పోటీలలో అత్యుత్తమ విజేతలను స్టేట్ కాంపిటీషన్‌కు పంపించడం జరుగుతుందని ఎస్సై తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పోలీసులు విద్యార్థులు పాల్గొన్నారు.




**వ్యాస రచన పోటీలు: కృష్ణ ఎస్సై నవీద్**

**కృష్ణ, అక్టోబర్ 24 (జనం సాక్షి):** పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా కృష్ణ పోలీస్ స్టేషన్ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం డ్రగ్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించి విద్యార్థులకు వ్యాస రచన పోటీలు కృష్ణ ఎస్సై నవీద్ ఆధ్వర్యం లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై ఎస్ ఎం నవీద్ మాట్లాడుతూ, పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడంతో పాటు, యువతలో పెరుగుతున్న డ్రగ్స్ వ్యసనాన్ని అరికట్టే దిశగా అవగాహన అవసరమని చెప్పారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండి సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలని సూచించారు. అనంతరం అంశము: డ్రగ్స్ నివారణలో పోలీసుల పాత్ర, విద్యార్థులు మాదకద్రవ్యాల నుండి ఎలా దూరంగా ఉండవచ్చు అనే అంశంపై నిర్వహించిన వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో అత్యుత్తమ విజేతలను స్టేట్ కాంపిటీషన్‌కు పంపించడం జరుగుతుందని ఎస్సై తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



**విద్యార్థులకు వ్యాస రచన పోటీలు**

**మాగనూర్ అక్టోబర్ 24 (జనం సాక్షి)** పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా పోలీస్ స్టేషన్ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం డ్రగ్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించి విద్యార్థులకు వ్యాస రచన పోటీలు ఎస్సై అశోక్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ, పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడంతో పాటు, యువతలో పెరుగుతున్న డ్రగ్స్ వ్యసనాన్ని అరికట్టే దిశగా అవగాహన అవసరమని చెప్పారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండి సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలని సూచించారు. అనంతరం అంశము: డ్రగ్స్ నివారణలో పోలీసుల పాత్ర మరియు విద్యార్థులు మాద కద్రవ్యాల నుండి ఎలా దూరంగా ఉండవచ్చు అనే అంశంపై నిర్వహించిన వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో అత్యుత్తమ విజేతలను స్టేట్ కాంపిటీషన్ కు పంపించడం జరుగుతుందని ఎస్సై తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ మన్నన్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పోలీసులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## గ్యార్వీ ఉత్సవంలో ఎమ్మెల్యే

**వనపర్తి బ్యూరో అక్టోబర్ 24 జనంసాక్షి**

షయ్? అబ్దుల్ ఖాదిర్ జీలాని (రహ్మతుల్లాహ్ అలైహి) స్మరణార్థంగా నిర్వహించే గ్యార్వీ ఉత్సవంలో శుక్రవారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పాల్గొన్నారు.మొదటగా గ్రీన్ పార్క్ ముస్లిం మైనారిటీ యువత వాసీం గారి ఆధ్వర్యంలో వనపర్తి నూతన మార్కెట్ యార్డు నందు నిర్వహించిన గ్యార్వీ ఉత్సవంలో పాల్గొన్న వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి, ముస్లిం మైనారిటీ సోదరులకు గ్యార్వీ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం లైట్ అండ్ హెవీ వెహికల్స్ యూనియన్ అధ్యక్షులు అయుం ఖాన్ ఏర్పాటుచేసిన గ్యార్వీ ఉత్సవంలో ఎమ్మెల్యే పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల చందర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా యూత్ అధ్యక్షులు వారికి ఆదిత్య, మైనార్టీ నాయకులు రహీం, వనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్ వనపర్తి పట్టణ మాజీ మున్సిపల్ చైర్మన్ బి కృష్ణ, పట్టణ మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## గంగమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ



**వనపర్తి బ్యూరో అక్టోబర్ 24 (జనం సాక్షి)**

వనపర్తి మినీ ట్యాంక్ బండ్ నల్లచెరువు కట్టపై గంగమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి, శుక్రవారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమానికి వచ్చిన ఆయనకు మత్స్యకారులు ఘనంగా స్వాగతం పలికారు. వనపర్తి నియోజకవర్గం పరిధిలోని మత్స్యకారుల అభివృద్ధికి తాను ఎల్లవేళలా కృషి చేస్తానన్నారు. ఈ గంగమ్మ తల్లి ఆలయ నిర్మాణం త్వరలోనే పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటానన్నారు. కార్యక్రమంలో వనపర్తి పట్టణ మత్స్య సహకార సంఘ సభ్యులు, మత్స్యకారులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు బి కృష్ణ బి పరశురాం వాకిటి ఆదిత్య చుక్కరాజు తదితరులు పాల్గొన్నారు.

## హోటల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

**వనపర్తి బ్యూరో అక్టోబర్ 24 జనం సాక్షి :** వనపర్తి పట్టణం వివేకానంద చౌరస్తా సమీపంలో చంద్రశేఖర్ యాదవ్ (చందు) నూతనంగా ఏర్పాటు చేసుకున్న హోటల్‌ను ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ప్రారంభించారు. దినదిన అభివృద్ధి చెందుతున్న వనపర్తి పట్టణంలో ఇలాంటి వ్యాపారాలు అభివృద్ధి వివిధ పనుల నిమిత్తం జిల్లాకు వచ్చే ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఎమ్మెల్యే అన్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## 27న సర్వ ధర్మ సమ్మేళనం

**- కొల్లం పల్లి ఖాతల్ ఉస్సేని ఉర్స్ ఉత్సవాలు విజయవంతం చేయండి**



**నారాయణపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 24(జనం సాక్షి):**

మండలంలో ని కొల్లంపల్లి కతల్ హుసేని దర్గాలో ఈ నెల 27 సోమవారం నుండి కతల్ హుసేని ఉర్సు ఉత్సవాలు వైభవంగా ప్రారంభమవుతున్నట్లు సజ్జాదా దర్గా పిఠాదిపతి ఖతాలియా డాక్టర్ సయ్యద్ అహ్మద్ హుస్సేని అష్రఫీ తెలిపారు. శుక్రవారం ఉర్స్ కు సంబందించిన గోడ పత్రికను ఆవిష్కరించారు అనంతరం ఆయన మాట్లాడుతు సోమవారం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 2:00గంటల వరకు దర్గా షరీఫ్ ప్రాంగణంలో పెద్ద ఎత్తున సర్వమత సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి బర్గా జలలియా గోగి షరీఫ్‌కు చెందిన సయ్యద్ షా కలీముల్లా హుస్సేని, సజ్జాదా నషిన్ ఆధ్వర్యంలో జరిగే సమ్మేళనం లో వివిధ రాజకీయ, సామాజిక మత నాయకులు, ఇతర మతాల నాయకులు, సాధువులు, మషైఖ్‌లతో పాటు, పండితులు సర్వమత సమావేశంలో పాల్గొంటారని. అస్ర్ ప్రార్థనల తర్వాత, బర్గా ఖతాలియాలో జెండా ఎగురవేసే కార్యక్రమం (పర్చం జలాలియా) పండితులు, మషైఖ్‌లు పాల్గొంటారని. మగ్రిబ్ ప్రార్థనల తర్వాత,లంగర్ ఖతాలియా నిర్వహించబడుతుంది. ఇషా ప్రార్థనల తర్వాత, గొప్ప సాధువుల సమావేశం జరుగుతుంది. దీనిలో దక్కన్ ప్రత్యేక అతిథి హజ్రత్ అల్లామా మౌలానా అహ్మద్ నక్శ్బంది నిజామి సాహిబ్ ప్రత్యేక ప్రసంగం ఉంటుందని దీనికి అదనంగా ఇతర పండితులు, పాల్గొంటారని, మంగళవారం, ఫజ్ర్ ప్రార్థనల తర్వాత, ఖాన్కా ఖతాలియా నుండి పాదారక్షకలు ఊరేగింపును ని దర్గా షరీఫ్‌కు చేరుకుంటుంది, అక్కడ పాదా రక్షకాల వేడుకను సజ్జాదా నషీన్ నబీరా హజ్రత్ చందా హుస్సేని మఖ్దూమ్ ఖ్వాజా సయ్యద్ షా జలాల్ హుస్సేని అష్రఫీ జలాలీ నిర్వహిస్తారు. అదే రోజు మధ్యాహ్నం 2 గంటలకు మహిళల సమావేశం జరుగుతుంది.ఇషా ప్రార్థనల తర్వాత, దర్గాలోని చిరాఘన్, కాంపౌండ్‌లో సామా సమావేశం జరుగుతుందన్నారు.బుధవారం ఉదయం 8 గంటలకు కుల్, తక్సీమ్ తబారకత్ సమావేశం జరుగుతుందన్నారు.ప్రజలు అధికసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాగలరని కోరారు.

## కాబోయే డిప్యూటీ తహసీల్దార్‌ను సన్మానించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి



**రేవల్లి, అక్టోబర్ 24 (జనంసాక్షి)**

గోపాలపేట మండలంలోని లక్ష్మీదేవిపల్లి గ్రామానికి చెందిన గురగాల్ల శేఖర్ తండ్రి చిన్న నర్సింహా, ఇటీవల జరిగిన గ్రూప్ పరీక్షలో డిప్యూటీ తహసీల్దార్‌గా ఎంపికైన సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే కాలంలో ఇంకా ఎన్నో మంచి పదవులు అవరోదించాలని తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు ప్రతిష్టలు తేవాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమములో నందిమల్ల అశోక్, శివ కుమార్, వడ్డె శ్రీనివాస్, అఖిల్ గౌడ్, గోపాల్, తోట శ్రీను, రాఘవేంద్ర తదితరులు ఉన్నారు.

## ఇద్దరు పిల్లల నిబంధన ఎత్తివేత.. హర్షం



**కృష్ణ, అక్టోబర్ 24 (జనం సాక్షి):** స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు అవరోధంగా ఉన్న ఇద్దరు పిల్లల నిబంధనలను ఎత్తివేతకు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలపడం పట్ల మండల కాంగ్రెస్ మాజీ యువజన అధ్యక్షులు పల్లె సురేష్ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయాలు తీసుకున్నందుకు పంచాయతీ రాజ్ చట్టం 2018 లోని సెక్షన్ (21)3 ని సవరించే దస్త్రంపై పంచాయితీరాజ్ శాఖ మంత్రి సీతక్క సంతకం చేశారనీ తెలిపారు. రాష్ట్రంలో ఇద్దరు పిల్లల నిబంధనలను సవరించేందుకు ప్రతిపాదనను సిద్ధం చేసి మంత్రికి సమర్పించగా ఆమోదించారు. మంత్రి, కాంగ్రెస్ పార్టీ తరఫున ముఖ్యమంత్రికు, సితక్కకు ధన్యవాదాలు తెలిపారు.



## గౌరీదేవిపల్లిలో జన సురక్ష శిబిరం

**- వనపర్తి జిల్లా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రేవల్లి శాఖ ఆధ్వర్యంలో జనన సురక్ష శిబిరం**

**రేవల్లి, అక్టోబర్ 24 (జనంసాక్షి)**
వనపర్తి జిల్లా యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా రేవల్లి శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం రేవల్లి మండలంలోని గౌరీదేవిపల్లి గ్రామంలో జన సురక్ష శిబిరం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా లీడ్ బ్యాంకు మేనేజర్ మాట్లాడుతూ 18 ఏండ్ల వయసు నిండిన ప్రతి ఒక్కరూ కేవలము 456/- (పిఎంజెజెబివై:436/-%ౘ% పిఎంఎస్బివై :20/-)లతో ఈ రెండు బీమా సౌకర్యాలను పొంది మీ యొక్క కుంటుంబానికి ఆర్థిక భద్రతను, ఆర్థిక భరోసా కల్పించవొచ్చు. అంతేకాకుండా ప్రతి ఒక్కరూ మీ యొక్క కేవైసి ని బ్యాంకు వారికి సమర్పించి మీ ఖాతాలను పునరుద్ధరించుకోవాలని అన్నారు. యూనియన్ బ్యాంకు రేవల్లి శాఖ బ్రాంచ్ మేనేజర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అందించే ఈ భీమా పథకాలను అందరూ సద్వినియోగము చేసుకోవలసినదిగా కోరారు. అలానే ఈ మధ్య కాలములో జరుగుతున్న సైబర్ నేరాల మీద అవగాహన తెచ్చుకోవాలని, ఎవరైనా ఈ సైబర్ నేరాల బారిన పడిన బాధితులు వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1930 కు కాల్ చేసి కంప్లైంట్ చేసినచో మీ ఖాతాను సైబర్ నేరగాళ్ల నుంచి కాపాడడం జరుగుతుందన్నారు. ప్రజలు ప్రధాన మంత్రి జీవన జ్యోతి భీమా యోజన, సురక్ష బీమా యోజన చేసుకోవటం వల్ల తమ కుటుంబానికి ఆర్థిక భరోసాను ఇచ్చినవారు అవుతారని లీడ్ బ్యాంక్ మేనేజర్ శివకుమార్ సూచించారు. జన సురక్ష కార్యక్రమంలో లీడ్ బ్యాంకు మేనేజర్, సిబ్బంది, యూనియన్ బ్యాంకు రేవల్లి బ్రాంచ్ మేనేజర్ మరియు సిబ్బంది , పంచాయతి కార్యదర్శి, బిజినెస్ కరస్పాండెంట్లు, సీఎఫ్ఎల్, ఎఫ్ఎల్‌సీ కౌన్సిలర్లు, ఏపీఎం బ్యాంకు లింకేజీ, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌కు గురై మరణించిన గేదెల రైతులను పరామర్శించిన జిల్లెల ఆదిత్యా రెడ్డి

**- వనపర్తి నియోజకవర్గ యువ నాయకుడు, ఏఐపిసి నేషనల్ హెడ్ హెల్త్ కేర్ ప్రొఫెషనల్స్ జిల్లెల్ల ఆదిత్య రెడ్డి**

**రేవల్లి, అక్టోబర్ 24 (జనంసాక్షి)**
గోపాల్ పేట్ మండలం జయన్న తిరుమలాపురం గ్రామంలో శుక్రవారం ఉదయం కరెంట్ షాక్‌తో పూసల చెరువు దగ్గర ఎనిమిది గేదెలు మరణించిన విషయం తెలుసుకున్న వనపర్తి నియోజకవర్గ యువ నాయకుడు, ఏఐపిసి నేషనల్ హెడ్ హెల్త్ కేర్ ప్రొఫెషనల్స్ డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి రైతులు మద్దుల కొల్ల మల్లయ్య, భాస్కర్ రెడ్డిలను పరామర్శించారు. మద్దుల కొల్ల మల్లయ్య, భాస్కర్ రెడ్డిలకు ఆదిత్య రెడ్డి ఆర్థిక సహాయం అందజేశారు. జరిగిన సంఘటన గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు. సుమారు 25 గేదలను మేపుకుంటూ వెళుతుండగా గేదెలు చెరువులో ఈతపడుతూ వస్తుండగా 17 గేదెలు ఒడ్డుకు చేరుకోగా 8 గేదెలు మాత్రం కరెంట్ షాక్ గురై అక్కడికక్కడే మరణించాయని తెలిపారు. ఇట్టి విషయాన్ని ఆదిత్య రెడ్డి మండల వెటర్నరీ డాక్టర్లతో, ఎంఆర్ఓతో, విద్యుత్ ఉన్నతాధి కారులతో జరిగిన నష్టాన్ని ఆదిత్య రెడ్డి వివరించి ప్రభుత్వం తరఫున రైతులను ఆదుకోవాలని సూచించారు. రైతులకు ప్రజా ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ దేవన్న యాదవ్, గోపాల్ పేట మండల కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ జిల్లెల ప్రవీణ్ రెడ్డి, వనపర్తి జిల్లా ఏఐపిసి ఉపాధ్యక్షులు నాగార్జున, వనపర్తి మండల ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడు ఎత్తం చరణ్ రాజ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోళ్ల వెంకటేష్, ఎంట్ల రవి, పర్వతాలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# నాకు భగీరథుడే ఆదర్శం : ఎమ్మెల్యే మేఘారెడ్డి

**భగీరథుడి పట్టుదల అందరిలో ఉండాలి**

**పెద్దమందడిలో భగీరథుడి విగ్రహం ఆవిష్కరించిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**

**వనపర్తి బ్యూరో, అక్టోబర్ 24 జనంసాక్షి**
పట్టుదలలో భగీరథుడే ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయంగా ఉండాలని,నేను ఎల్లవేళలా భగీరథ మహర్షినే ఆదర్శంగా తీసుకుంటానని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొ న్నారు. శుక్రవారం పెద్దమందడి మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన భగీరథుడి విగ్రహాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సగరుల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం పాటుబడి ఉందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా బీసీ రిజర్వేషన్ తెలంగాణలో అమలు పరిచి దేశానికే రోల్డ్ మాడల్ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి నిలిచారన్నారు. రిజర్వేషన్ల ప్రకారం సగరులకు అవకాశం ఉన్నచోట గుర్తింపుని ఇస్తామన్నారు. పెద్దమందడి మండల కేంద్రంలో 20 లక్షల రూపాయలతో సగరుల సామూహిక భవనాన్ని అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సగర సంగం రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## పశువులకు టీకాలు తప్పనిసరి

**- జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ వెంకటయ్య**



**చిలప్ చేడ్,24అక్టోబర్ జనంసాక్షి :** మండలంలోని శీలంపల్లి గ్రామంలో శుక్రవారం నాడు పశువైద్య శిబిరం.ఎఫ్ఎండి వాక్సినేషన్ ప్రోగ్రాంను జిల్లా పశువైద్య అధికారి డాక్టర్ వెంకటయ్య ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ పశులలో వచ్చే సీజన్ వ్యాధులు రాకుండా వ్యాధి నివారణ టీకాలు వేయించుకోవాలని ,పాడి పశువులలో గర్భకోశ వ్యాధి నివారణ చికిత్సలు చేయించుకొని సకాలంలో చూడికట్టేలా చూసుకోవా లన్నారు. ఈ కార్యక్రమంలో చిలప్ చేడ్ మండల పశువైద్య అధికారి డాక్టర్ వినోద్ కుమార్,ఎల్ ఎస్ ఎ ఆకుల గట్టయ్య,విఎ యాదయ్య, సిబ్బంది శంకరయ్య, సతీష్, సంగారెడ్డి, గ్రామ పాడి రైతులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందించిన కౌన్సిలర్ చైతన్య చౌహాన్



**జడ్చర్ల, అక్టోబర్ 24 (జనంసాక్షి):** మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డు నక్కలబండ తండాకు చెందిన మోహన్ నాయక్ (24) అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మృతి చెందడంతో, కాంగ్రెస్ మహిళా నాయకురాలు నీలవేణి ద్వారా విషయం తెలుసుకున్న వార్డు కౌన్సిలర్ చైతన్య చౌహాన్ నక్కలబండ తండా చేరుకొని మోహన్ నాయక్ కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం మోహన్ నాయక్ అంత్రక్రియల నిమిత్తం 5 వేల రూపాయలను వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు శేఖర్, నీలవేణి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకే రాజ్యాధికారం దక్కాలి

**రాష్ట్రీయ లోక్ దళ్ అధ్యక్షులు కపిలవాయి దిలీప్ కుమార్**



**మల్దకల్ అక్టోబర్ 24 (జనంసాక్షి)**
తెలంగాణ రాష్ట్రంలో 90 శాతం ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రాజ్యాధికారం దక్కాలని అలంపూర్ జోగులాంబ ఆలయం నుండి అదిలాబాద్ వరకు రథయాత్ర చేపట్టినట్లు మాజీ ఎమ్మెల్సీ రాష్ట్రీయ లోక్ దళ్ పార్టీ అధ్యక్షులు కపిలవాయి దిలీప్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా గద్వాల పట్టణంలోని హరిత హెూటల్ లో ఏర్పాటు చేసిన శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడిన తర్వాత తెలంగాణ కళా సహకారం అవుతుందని అనుకుంటే ఒకే కుటుంబం తెలంగాణను లూటీ చేసిందని అన్నారు. రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిందన్నారు. ప్రజలు ఆ పార్టీని గద్దెని దింపి కాంగ్రెస్ పార్టీని గద్దెనెక్కించగా కాంగ్రెస్ పార్టీకి చెందినవారు ఊరికి ఐదుగురు లూటీదారులు తయారై దోపిడీకి పాల్పడుతు న్నారని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రం రక్షించుకోవాలంటే ఎస్సీ ఎస్టీ బీసీల ఐక్యతతోనే సాధ్యమన్నారు. ప్రభుత్వ ప్రైవేటు పరిశ్రమలలో స్థానికులకే 95 శాతం ఉద్యోగాలు కల్పించేలా చట్టం తేవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఉన్న 28 లక్షల మంది నిరుద్యోగులకు పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా వారికి నైపుణ్య శిక్షణను ప్రభుత్వము ఇప్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాల నాయకులతో పాటు టిఆర్ఎల్‌డి రాష్ట్ర నాయకులు మల్లేష్, ముద్దం రిషబ్ జైన్ జానీ నరసింహారావు,సుధాకర్ బుల్లెట్ వెంకన్న కళాబృందం తదితరులు పాల్గొన్నారు.

# గోరక్షక్‌పై దాడి చేసిన ఎంఐఎం గుండాలను ఉరితీయాలి

**- బిజెపి వనపర్తి జిల్లా అధ్యక్షుడు డి నారాయణ**



**వనపర్తి బ్యూరో అక్టోబర్ 24 జనంసాక్షి**

గోరక్షక్‌పై దాడి చేసిన ఎంఐఎం గుండాలను ఉరితీయాలని,బిజెపి వనపర్తి జిల్లా అధ్యక్షుడు డి నారాయణ డిమాండ్ చేశారు.గోరక్షక్ ప్రశాంత్ సింగ్‌పై ఆవుల, అక్రమ రవాణా మాఫియా హత్యాయత్నానికి నిరసన గా బిజెపి జిల్లా అధ్యక్షుడు డి. నారాయణ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో భారీ ర్యాలీ, ధర్నా కార్యక్రమం నిర్వహించి,కలెక్టర్ కి మెమోరాండం కార్యక్రమంలో హిందూ వాహిని, విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్, దుర్గా వాహిని, సంస్థల నాయకులు పాల్గొన్నారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని గాంధీ చౌక్ నుండి శంకర్ గంజ్, వివేకానంద చౌరస్తా బస్ డిపో రోడ్, రాజీవ్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించి, రాజీవ్ చౌరస్తాలో ధర్నా నిర్వహించారు.

ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు డి. నారాయణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించాయని, నిత్యం వందలాది ఆవులను కంటెయినర్ లలో తెచ్చి గోవధ చేస్తున్న,మజ్లిస్ పార్టీ ఎమ్మెల్సీ డ్రైవర్ ఇబ్రహీం ఖురేషి కంటైనర్లను అనేకమార్లు ప్రశాంత్ సింగ్, పోలీసులకు పట్టించడంతో కోట్లలో నష్టం జరగడంతో నిందితులు ప్రశాంత్ సింగ్ ను, తుపాకితో కాల్చి నేరుగా చంపే ప్రయత్నం చేశారని, బుల్లెట్ గాయాలతో చావు బతుకులో కొట్టుమిట్టాడుతున్నాడని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఎమ్ ఐ ఎం తో రహస్య ఒప్పందం ప్రకారం ఆ వర్గ ఓట్ల కొరకై డిజిపి ఐజి చే గోరక్షక్ దబ్బులు డిమాండ్ చేస్తున్నాడని, చెప్పించి, హిందువుల మనోభావాలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం దెబ్బతీస్తుందని, హిందూ సమాజం చేతిలో కాంగ్రెస్కు తగిన గుణపాఠం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి, సబిరెడ్డి వెంకటరెడ్డి, మున్నూరు రవీందర్, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ఆర్ లోకనాథ్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు శ్రీనివాస్ గౌడ్ కల్యానా హిందు వాహిని అఖిలాష్ అరుణ్ గౌడ్ విశ్వహిందూ పరిషత్ హర్షవర్ధన్ బజరంగ్ దళ్ సాయి ముదిరాజ్ సీనియర్ నాయకులు ఏ రామన్ గౌడ్ ఏమో వచ్చే రాష్ట్ర అధికార ప్రతినిధి కదిరే మధు ఆర్ వెంకటేశ్వర్ రెడ్డి ఏ సీతారాములు ఏ సుమిత్రమ్మ పి విష్ణువర్ధన్ రెడ్డి దాసరాజు ప్రవీణ్ జిల్లా ఉపాధ్యక్షులు బాశెట్టి శ్రీను రాఘవేందర్ గౌడ్ జిల్లా కార్యదర్శులు కాటమోని కృష్ణ గౌడ్ కందూరు రామ్ రెడ్డి శ్రీమతి సరోజ పట్టణ అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్, మహిళా మోర్చా అధ్యక్షురాలు అశ్విని రాధా ఎస్సీ మోర్చా అధ్యక్షులు గంధం ప్రవీణ్ కిసాన్ మోర్చా అధ్యక్షులు అరవింద్ రెడ్డి కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి వెంకటరామిరెడ్డి మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి సూగూరు లక్ష్మి మండలాల అధ్యక్షులు సంద వెంకటేష్ ముప్పూరి చెన్నయ్య క్రాంతి నాయుడు విష్ణువర్ధన్ తిరుపతిరెడ్డి సూగూరు రాములు ప్రధాన కార్యదర్శులు నవీన్ చారి నల్లవోతుల అరవింద్ సంద రమేష్ రామకృష్ణ బక్క శీను వాకిటి సుదర్శన్ వెంకటేష్ నాయక్ రాయన్న సాగర్ చాణక్య కూన శ్రీకాంత్, కడమంచి శివ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# సిబ్బంది కొరత.. రోగులకు ఇబ్బందులు




**బెజ్జంకి,అక్టోబర్ 24,(జనం సాక్షి):** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి దొంతరోణి మహేష్ సందర్శించారు.అన్ని వసతులు ఉన్నాయి కానీ,సిబ్బంది కొరతవల్ల ప్రజలకు,రోగులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి అని,24 గంటలు వైద్య సదుపాయం అందించవలసిన హాస్పిటల్‌లో అన్ని విభాగాలలో సిబ్బంది కొరత తీవ్రంగా ఉందని గుర్తించినట్లు తెలిపారు.జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ రెండు సార్లు పీహెచ్‌సీని సందర్శించినా కూడా ఇంకా సిబ్బందిని నియమించకపోవడం గమనార్హం అని అన్నారు. సిబ్బంది లేకపోవడం వలన రోగులు గంటలు గంటలు హాస్పిటల్‌లో వేచి ఉండవలసి వస్తుంది అని అన్నారు. ప్రజల ఆరోగ్యాలను దృష్టిలో ఉంచుకొని జిల్లా అధికారులు సందర్శనలు మాత్రమే కాకుండా సమస్యలు పరిష్కరించాలి అని, సిబ్బందిని తక్షణమే నియమించవలసిందిగా ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి మహేష్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా మాజీ అధ్యక్షులు బోసగిరి

# కార్యకర్త కుటుంబ సభ్యులకు చింత సాయినాథ్ పరామర్శ



**సదాశివపేట అక్టోబర్ 24(జనం సాక్షి)**

మండల పరిధి ఏటిగడ్డ సంఘం గ్రామ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు గౌండ్ల వెంకగౌడ్ మరణించడంతో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ తనయుడు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువ నాయకులు చింత సాయినాథ్ విషయం తెలుసుకొని వెంకగౌడ్ భౌతిక కాయానికి పూలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తు, కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ అండగావుంటుందని చింతా సాయినాథ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పెద్దగొల్ల ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి అరిపోద్దీన్ ,మాజీ ఎంపిటిసిలు సత్యనారాయణ, సంతోష్ గౌడ్, మాజీ సర్పంచులు అమరేందర్ రెడ్డి,నల్లోలకుమార్, నరేష్ గౌడ్, సలావుద్దీన్, గ్రామ నాయకులు శంభు ప్రసాద్, ఉస్మాన్, మన్సూర్, గోపాల్ మండల పార్టీ సీనియర్ నాయకులు పాల్గొని వెంకగౌడ్ కుమారుడు యాదాగౌడ వారి కుటుంబాన్ని ఓదార్చారు.

## వాట్సప్ లెటర్‌తో కాంగ్రెస్‌లో కల్లోలం





**రాజాపూర్, అక్టోబర్ 24(జనంసాక్షి) :** కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఒక పక్కన విజయోత్సవాలు చేయాలని సన్నాహాలు చేస్తుంటే, రాష్ట్ర మంత్రుల మధ్యన ఒక పంచాయతీ దాన్ని సర్ది చేసే లోపే మండల స్థాయి, జిల్లా స్థాయి నాయకుల పంచాయతీ, ఎన్నికలకు ముందే ప్రజలు అనుకున్న విధంగానే కాంగ్రెస్‌లో ఎప్పుడు ఏదో ఒక వర్గపోరు నుండి నాయకులు వర్గాలుగా విడిపోయి, ప్రభుత్వ ప్రతిష్ట ను దెబ్బతీస్తారనే విషయాన్ని రాష్ట్ర నాయకుల నుండి, గ్రామస్థాయి నాయకులు నిజం చేస్తున్నారని ప్రజలు అనుకుంటున్నారు. జడ్చర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే సోదరుడు దుష్యంత్ రెడ్డిని సస్పెండ్ చేసినట్లు రాజాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తెర కృష్ణయ్య తన లెటర్ ప్యాడ్ పై రాసి వాట్సప్ గ్రూపులో పెట్టాడు. కనీసం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడికి సమాచారం లేదు. దుష్యంత్ రెడ్డి మాజీ జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి, మరి ఆయనను మండల అధ్యక్షుడు ఎలా సస్పెండ్ చేస్తాడని కాంగ్రెస్ కార్యకర్తలకే అనుమానం. ఇలాంటి సంఘటనల దృష్ట్యా కాంగ్రెస్ పార్టీ పై ప్రజలకు ఉన్న నమ్మకం సన్నగిల్లే ప్రమాదం ఉన్నదని కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## మంత్రిని కలిసిన వీరశైవలింగాయత్ లింగ బలిజ సంఘం నాయకులు



**సంగారెడ్డి, అక్టోబర్ 24(జనం సాక్షి)**

రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహను శుక్రవారం సంగారెడ్డి జిల్లా వీరశైవలింగాయత్ లింగ బలిజ సంఘం నాయకులు కలిశారు. ఈ సందర్భంగా నవంబర్ 2న జరిగే కార్తీక వనభోజనాలకు మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆహ్వానించారు. అలాగే జహీరాబాద్ ఎంపీ సురేష్ శెట్కార్, మాజీ ఎంపీ బిబి పాటిల్, వీరశైవ లింగాయత్ లింగ బలిజ రాష్ట్ర అధ్యక్షులు సంగమేశ్వర్‌లను కూడ వీరశైవ లింగాయత్ లింగ బలిజ జిల్లా అధ్యక్షులు పృథ్వీరాజ్, గౌరవ అధ్యక్షులు ధనంజయ, ప్రధాన కార్యదర్శి మల్లికార్జున పాటిల్, గోపు రాజు,రాజేశ్వర్ స్వామీ,పరమేశ్వర్,శివకుమార్, శివకుమార్‌ఎలక్ట్రికల్, శెట్టి మల్లికార్జున్ ,సంగ్ శెట్టి,జగదీశ్వర్, మహేష్, శేఖర్, గౌరీశ్వర్,మానయ్య లు హవానించారు.

## రాష్ట్ర సరిహద్దులో పోలీసుల మెరుపు దాడి

పాతిక రోజుల వ్యవధిలో మండలంలోని వివిధ గ్రామాల్లో పేకాట శిబిరాలపై పోలీసులు దాడి చేసి దాదాపు10 కేసులను నమోదు చేశారు. తాజాగా శుక్రవారం అర్ధరాత్రి రాష్ట్ర సరిహద్దులో పేకాట శిబిరంపై దాడిచేసి అధిక మొత్తంలో నగదును వెచ్చించి జూదం మారుతున్న 11 గురిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి, అరెస్టు చేయడంతో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పేకాట రాయుళ్లు జూదం ఆడేందుకు భయం కలిగించేలా.. పోలీసుల చర్యల పట్ల మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన ప్రజానీకం సంతోషం వ్యక్తం చేస్తున్నారు.





## విద్యుత్ షాక్‌తో 8 గేదెలు మృతి

**రేవల్లి, అక్టోబర్ 24 (జనంసాక్షి)**
మేతకు వెళుతుండగా గ్రామ సమీపంలో గల చెరువులో ఈదుకుంటూ ఎనిమిది గేదెలు మృతి చెందిన ఘటన గోపాల్ పేట మండలంలోని జయన్న తిరుమలాపురం గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామంలో శుక్రవారం ఉదయం పూసల చెరువు దగ్గర అదే గ్రామానికి చెందిన మద్దుల కొల్ల మల్లయ్య, భాస్కర్ రెడ్డి లకు చెందిన 25 గేదెలు మేతకు వెళుతుండగా గ్రామ సమీపంలో గల పూసల చెరువులో ఈదుకుంటూ 17 గేదెలు ఒడ్డుకు చేరుకున్నాయి. మిగతా 8 గేదెలు ఒడ్డుకు చేరుకునేలోపు పక్కనే విద్యుత్ నియంత్రికలు ఉండటంతో ప్రమాదవశాత్తు ఎర్థింగ్ వైర్లకు తగలడంతో విద్యుత్ షాకు కు గురై మృతి పడ్డాయి. గేదెలు మృతి చెందడంతో రూ.8 లక్షల వరకు నష్ట పోయామని, ప్రభుత్వం తమను ఆదుకోవాలని రైతులు కోరారు.

## వాటర్ ట్యాంక్ పునర్నిర్మాణం కోసం వినతి




**వెల్దండ అక్టోబర్ 24 (జనంసాక్షి) :** వెల్దండ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఎదురుగా రామ్ నగర్ కాలనీలో 9000 లీటర్ల కెపాసిటీ గల వాటర్ ట్యాంక్ పూర్తి స్థాయిలో శిథిలావస్థకు చేరిందని రామ్ నగర్ కాలనీకి చెందిన యువకులు పంచాయతీ కార్యదర్శి గిరికి వినతి పత్రం అందజేశారు. అంతేకాకుండా కాలనీవాసులు పూర్తిగా శిథిలావస్థకు చేరినందున ఎప్పుడు కూలిపోతుందో అన్నట్లుగా చాలా భయాందోళనకు గురవుతున్నారు. మా యొక్క విన్నపాన్ని గ్రామపంచాయతీ దృష్టిలోకి తీసుకెళ్లి తొందరగా వాటర్ ట్యాంక్ ని పునర్నిర్మాణం చేయవలసిందిగా కోరుతున్నట్లు పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాంనగర్ కాలనీ యువకులు సిరసనగండ్ల శేఖర్, జంగిలి విద్యాసాగర్, బిట్టి గోపాల్, మక్కపల్లి యాదగిరి, నాగిళ్ల శివరాజ్, కూన గిందీప్, వానరాశి శేఖర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యను అభ్యసించడంతోపాటు క్రీడలలోను రాణించాలి

### రాష్ట్రస్థాయి వాలీబాల్ టోర్నీలో పెంట్లవెల్లి కేజీబీవీ విద్యార్థిని సంధ్యను అభినందించిన కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, అక్టోబర్ 24(జనంసాక్షి):**
ఎస్‌జీఎఫ్ రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచిన నాగర్ కర్నూలు జిల్లా పెంట్లవెల్లి కేజీబీవీ విద్యార్థిని సంధ్యను శుక్రవారం కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ బాలికను అభినందించి శాలు వాతో సత్కరించారు. హైదరాబాద్‌లో ఈనెల 16 నుంచి 18వ తేదీ వరకు జరిగిన 69వ ఎస్‌జీఎఫ్ రాష్ట్ర స్థాయి వాలీబాల్ టోర్నీ అండర్-19 విభాగంలో సంధ్య అద్భుత ప్రదర్శన కనబరిచిన విద్యార్థిని కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థిని తీర్చిదిద్దిన పిఈటీ రాజేశ్వరి ని కలెక్టర్ ప్రశంసించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యా ర్థులు చదువుతోపాటు క్రీడలపై ప్రత్యేక దృష్టి సారి ంచడం ద్వారా మానసికంగా, శారీరకంగా దృడం గా ఉంటారని సూచించారు.



క్రీడాపోటీలలో గెలు పు ఓటములు సహజమని ఓటమి చెందిన విద్యార్థులు మరోసారి ప్రయత్నం చేసి విజయం సాధించేందుకు పట్టుదలతో ప్రయత్నించాల న్నారు. విద్యార్థులు వివిధ రకాల క్రీడల్లో పాల్గొనేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్, కేజీబీవీల పర్యవేక్షణ అధికారిని శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్

**వెల్దండ అక్టోబర్ 24 (జనంసాక్షి ) :**
వెల్దండ మండల కేంద్రానికి చెందిన సింగరాజు వెంకటయ్య అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చడం జరిగింది. అనంతరం మృత దేహానికి పూల మాలలతో నివాళు లు అర్పించడం జరిగింది. కుటుంబానికి ఎప్పుడు అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఈ కార్యక్ర మంలో తిరుపతి రెడ్డి, కొయ్యల పుల్లయ్య, రేవల్లి దర్గయ్య, గుద్దటి కిష్టాలు, మారేపల్లి శ్రీను, రేవెల్లి రాజు, సురేష్, దాసరి మహేష్,గంగపోగు అంజనేయులు, శివ, భరత్ గౌడ్, సమీర్, గంగపురం శేఖర్ పాల్గొన్నారు.



## రోడ్డుకు ఇరువైపులా పెరిగిన చెట్లను తొలగించిన ముక్తాల శేఖర్







**వెల్దండ అక్టోబర్ 24 (జనంసాక్షి) :**
వెల్దండ మండల పరిధిలోని కుప్పగండ్ల గ్రామం నుండి గొల్లోనిపల్లి వరకు రోడ్డుకు రెండు వైపులా చెట్లు విపరీతంగా పెరగడం వల్ల రహదారి పై వచ్చే పోయే వాహనదా రులకు ఇబ్బందికరంగా మారి ప్రమోదాలు జరిగే అవకాశం ఉంది. వాహనదారులకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా కుప్ప గండ్ల మాజీ సర్పంచ్ ముక్తాల శేఖర్ జె సి బి సహాయంతో తన సొంత డబ్బులతో చెట్లను తొలగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాగయ్య గౌడ్, కృష్ణయ్య, సాలయ్య, సత్యనారాయణ, శంకర్, జంగయ్య, జగన్, మల్లేష్, రమేష్, రాములు, అయ్యన్న తదితరులు పాల్గొన్నారు.

# మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ వారి ట్రైనింగ్ ఎంప్లాయిమెంట్ అండ్ ప్లేస్మెంట్ ప్రోగ్రాం

**గద్వాల నడిగడ్డ,అక్టోబర్ 24 (జనం సాక్షి)**
తెలంగాణ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ వారి ఆదేశాల మేరకు ట్రైనింగ్ ఎంప్లాయిమెంట్ అండ్ ప్లేస్మెంట్ ప్రోగ్రాం పథకంలో భాగంగా రాష్ట్రంలోని నేషనల్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్, ప్రభుత్వ అనుబంధిత, ప్రసిద్ధ శిక్షణ సంస్థల నుండి ప్రతి పాదనలు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా అల్పసంఖ్యాక సంక్షేమ అధికారి నుషిత ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికైన సంస్థలు అభ్యర్థులకు శిక్షణ ఇవ్వడమే కాకుండా ఉపాధి అవకాశాలు కూడా కల్పించాలని తెలిపారు. శిక్షణ సంస్థలు తమ ప్రతిపాదనలను క్రింది పత్రాలతో జిల్లా సంబంధిత కార్యాలయానికి సమర్పించాలని తెలిపారు. సంస్థ యొక్క రిజిస్ట్రేషన్, ఇన్ కార్పొరేషన్ సర్టిఫికెట్ వివరాలు చిరునామా, సంప్రదింపు నెంబరు, నేషనల్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ అనుబంధ సర్టిఫికెట్ గత మూడు సంవత్సరాల ఆదాయపు పన్ను రిటర్న్ లు, ఆడిట్ నివేదికలు,గత మూడు సంవత్సరాలలో అందించిన నైపుణ్య శిక్షణ ప్రదర్శన,కోర్సు పూర్తి చేసిన సర్టిఫికెట్లు, సంబంధిత ప్రభుత్వ సంస్థల ద్వారా జారీ చేయబడిన వర్క్ ఆర్డర్లు, తృతీయ పక్షా అంచనా నివేదిక - సంస్థ అందించిన శిక్షణ నాణ్య తపై ధృవీకరణ, సంస్థ అందించిన శిక్షణల విజయ గాథలు, ఫోటోలు గత సంవత్సరంలో ఉపాధి కల్పించిన రికార్డులు లేదా బ్యాంక్ స్టేట్మెంట్లు జిల్లాలో ఉన్న శిక్షణ కేంద్రాల వివరాలు, అక్కడ పని చేస్తున్న సిబ్బంది వారి అర్హతల జాబితా మరియు అన్ని పత్రాలతో నవంబర్ 06వ తేదీ లోపు జిల్లా అల్పసంఖ్యాక సంక్షేమ అధికారి కార్యాలయం నందు సమర్పించవలసిందిగా కోరారు. ఇతర వివరములకు ఫోన్ నెంబర్ 7013032567 ను సంప్రదించాలని కోరారు.

# వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



**వనపర్తి బ్యూరో అక్టోబర్ 24 జనంసాక్షి :** వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి శుక్రవారం పలు వివాహాది శుభకార్యాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. సోలిపురం గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహ జానకాంబ వారి ఆలయంలో నిర్వహించిన అదే గ్రామానికి చెందిన ఆకుల శంకర్ విజయలక్ష్మిలా కుమారుడి వివా హానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదిం చారు. అనంతరం జడ్చర్ల పట్టణంలోని ఇంపీరి యల్ గార్డెన్లో నిర్వహించిన హరి ప్రకాష్ రెడ్డి, సౌమ్యారెడ్డిల వివాహానికి హాజరైన నూతన వధూవరులను ఆశీర్వదించారు. కొత్తకోట పట్టణం లోని శివ గార్డెన్స్‌లో నిర్వహించిన కుమారుడి వివా హానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదిం చారు. కొత్తకోట ఏటీఆర్ గార్డెన్స్ లో నిర్వహించిన ఆకుల వెంకటయ్య, లక్ష్మిల కుమార్తె నివేదిత వివా హానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదిం చారు. వనపర్తి పట్టణంలోని శ్రీనివాస పద్మావతి కళ్యాణ మండపంలో నిర్వహించిన అంకుర్ గ్రామానికి చెందిన విష్ణువర్ధన్ రెడ్డి పారిజాతమ్మల కుమారుడి వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. వనపర్తి పట్టణంలోని హిందూ గార్డెన్స్ లో నిర్వహించిన పెండెం నాగన్న భాగ్యరేఖ దంపతుల కుమారుడీ వివాహానికి హాజరై కొత్త దంపతులను ఆశీర్వదించారు. వనపర్తి పట్టణంలోని భగీరథ కాలనీలో తిరుమలాపురం గ్రామానికి చెందిన జిల్లెల్ల హనుమంత రెడ్డి, నూతనంగా గృహప్రవేశ కార్యక్రమానికి హాజరై స్వామి వారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

# కర్నూలు బస్సు ప్రమాద బాధితులకు సహాయక చర్యలు



బాధిత కుటుంబ సభ్యులకు అవసరమైన సమాచారం అందించేందుకు గద్వాలలోని కలెక్టరేట్, పోలీసు కార్యాలయాల్లో కంట్రోల్ రూమ్, హెల్ప్ డెస్క్ ఫోన్ నెంబర్లను అందుబాటులో ఉంచామన్నారు.

## హెల్ప్ డెస్క్ నంబర్స్

- జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నెంబర్: 9502271122.
- జోగులాంబ గద్వాల జిల్లా హెల్ప్ డెస్క్ నంబర్స్: 9100901599, 9100901598.
- జోగులాంబ గద్వాల జిల్లా పోలీస్ కార్యాలయ కంట్రోల్ రూమ్ నెంబర్: 8712661828
- కర్నూలు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి కంట్రోల్ రూమ్ నెంబర్: 9100901604 నెంబర్లకు ఫోన్ చేసి వివరాలను తెలుసుకోవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు.



## సంతాపం వ్యక్తం చేసిన సరిత

హైదరాబాద్ నుంచి బెంగుళూరు వెళ్తున్న వోల్వో బస్ కర్నూల్ వద్ద దగ్ధం అయిన ఘటనపై జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతులకు సరిత తన ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. వారి కుటుంబాలకు తన సానుభూతి తెలిపారు. గాయపడ్డ వారికి అన్ని విధాలా ఆదుకోవాలని కోరారు.

## బస్సు ప్రమాదం దుర్ఘటన బాధాకరం

**- ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి**



**జడ్చర్ల, అక్టోబర్ 24 (జనంసాక్షి):** కర్నూలు జిల్లాలో జరిగిన ఘోర బస్సు ప్రమాద దుర్ఘటన ఎంతో బాధాకర విషయమని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ప్రమాద ఘటన ఎంతో కలిచి వేసిందని అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి పత్రికా ప్రకటన ద్వారా తెలుపుతూ బస్సు ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. బాధిత కుటుంబాలకు వెన్నంటి రాష్ట్ర ప్రభుత్వం నిలుస్తుందని, గాయపడిన వారికి సముచిత వైద్యం అందేలా చూడాలని సంబంధిత అధికారులు కోరినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మృతుల కుటుంబాలకు 5 లక్షలు, క్షతగాత్రులకు 2 లక్షల చొప్పున పరిహారం ప్రకటించిందని తెలిపారు.



# నాణ్యమైన వైద్య సేవలు

**- ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి**




**నాగర్ కర్నూల్, అక్టోబర్ 24(జనంసాక్షి):** నాగర్ కర్నూల్ మండలం తూడుకుర్తి గ్రామంలో కూచుకుళ్ల రామ చంద్రా రెడ్డి కంటి ఆసుపత్రి 27వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ముఖ్యఅతిథిగా నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి పాల్గొన్నారు. నాగర్ కర్నూల్ మండల కేంద్రంలోని కూచుకుళ్ళ రామచంద్రారెడ్డి కంటి ఆసుపత్రిలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆసుపత్రి సిబ్బందిని, వైద్యులను అభినందించి, ప్రజలకు సేవ చేయడంలో ఆసుపత్రి చేస్తున్న కృషిని ప్రశంసించారు. 27 సంవత్సరాలుగా నిరంతర వైద్య సేవలతో అనేక మంది కంటి రోగులకు వెలుగుని అందించిన ఈ సంస్థ స్థానిక ప్రజల విశ్వాసాన్ని గెలుచుకుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యం, గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్యసేవలు అందించడం మనందరి బాధ్యత అని ఆయన అనడం జరిగింది. అనంతరం ఆసుపత్రి సిబ్బందితో కలిసి జయంతి కేక్ కట్ చేసి, పేద, అవసరమైన రోగులకు ఉచిత కంటి పరీక్షా శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు, వైద్య సిబ్బంది. మాజీ కౌన్సిలర్స్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు ట్రై సైకిల్‌ల పంపిణీ


**- అందజేసిన ఒగ్గు సాయి**



**జోగిపేట్అక్టోబర్ 24(జనం సాక్షి)**

అనతి కాలంలోనే అపన్న హస్తము అందిస్తూ అటు గ్రామస్తులకు ఇటు దివ్యాంగులకు చేదో డు వాదోడుగా ఉంటూ తన పుట్టిన గడ్డకు ఇంకా ఎన్నో చేయాలని అనే తపనతో ముం దుకెళుతున్నాడు. అందోల్ మండలం నేరేడు గుంట గ్రామానికి చెందిన ఒగ్గు సాయి కిరణ్ అనే యువకుడు స్వచ్ఛందంగా ముం దుకు వచ్చి స్వచ్ఛంద సేవ లలో బేశ్ అనిపిం చుకుంటున్నారు. నేరేడు గుంట గ్రామానికి చెందిన ఒగ్గు సాయి కిరణ్ వ్యాపార నిమిత్తము హైదరాబాదులో ఉంటూ స్వచ్ఛంద సేవలో ఔరా అనిపించుకుంటున్నారు. ఇటీవల కాలంలో గ్రామంలో బతుకమ్మ పండుగను లక్షలు వెచ్చించి అట్టా హాసంగా జరిపించారు బతుకమ్మ సంబరాల లో సాంస్కృతిక కళాకారులను రప్పించి కార్యక్ర మాలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో మెగా మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేసి వంద లాది మంది ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించారు. అలాగే దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని తన గ్రామంలోని ప్రజలకు అందుబాటులో ఉంటూ పండుగ గిఫ్టులు అందించారు. గ్రామంలోని ప్రతి ఇంటికి తిరుగుతూ స్వీట్ బాక్స్‌లు పటాకులు పేనీలు పంపిణీ చేసి దీపావళి శుభాకాంక్షలు తెలిపి గ్రామస్తులతో అభినందనలు అందుకున్నారు. ఇటీవల గ్రామంలోని దివ్యాంగులను గుర్తించి నడవలేని స్థితిలో ఉన్న వారిని ఎంపిక చేసి నాగేష్, నర్సింలులకు ఎలక్ట్రిక్ ట్రై సైకిలను పంపిణీ చేసి దివ్యాంగుల మన్న నలను పొం దారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒగ్గు సాయి చేసిన సహాయం సచ్చే వరకు మర్చిపోమని వారు పొ పొగిడారు. ఇలాగే భవిష్యత్తులో కన్న ఊరు రుణం తీర్చుకోవ డానికి ఇంకా ఎన్నో చేయడానికి సిద్ధంగా ఉన్నానని గ్రామస్తుల యోగ క్షేమమే నాకు ముఖ్యమని ఆయన ఈ సందర్భంగా పేర్కొ న్నారు. పార్టీలకు అతీతంగా సొంత డబ్బుల తో గ్రామస్తులకు సేవలు అందిస్తున్న ఒగ్గు సాయి కిరణ్ నిజంగా అభినంద నీయుడని గ్రామస్తులు పొగడ్తలు కురిపిస్తున్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన నాయకులు



**చేర్యాల (జనంసాక్షి) అక్టోబర్ 24 :** చేర్యాల మండల కేంద్రంలో జరిగిన పలు వివాహ వేడుకలకు సీపీఐ నాయకులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. చేర్యాల మండలంలోని చుంచనకోట గ్రామానికి చెందిన పండుగ నవీన్ కుమార్-పూజల వివాహ వేడుకలు షణ్ముఖ గార్డెన్‌లో అంగరంగ వైభవంగా జరిగాయి. పట్టణానికి చెందిన కొండి కృష్ణవేణి- ఉప్పల్ రెడ్డిల కుమార్తె ఉజ్వల-దిలీప్ రెడ్డి వివాహ వేడుకలు వరుణ్ వైష్ గార్డెన్ లో శుక్రవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వివాహ వేడుకలకు సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్, సిపిఐ మండల సహాయ కార్యదర్శి కత్తుల భాస్కర్ రెడ్డి, డివిజన్ నాయకులు వలబోజు నర్సింహా చారి, మండల కోశాధికారి నంగి కనకయ్య, మండల కమిటీ సభ్యులు పోనుగోటి శ్రీనివాస్ రెడ్డి, పోతిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి పల్లె రజిత-శేఖర్ పాల్గొన్నారు.

## అక్రమంగా వరి ధాన్యం తరలిస్తున్న లారీ సీజ్



**కృష్ణ, అక్టోబర్ 24 (జనం సాక్షి):** కృష్ణ మండలం గుడేబల్లూర్ పరిధిలోని తెలంగాణ 167 కర్ణాటక సరిహద్దులో అక్రమంగా వరి ధాన్యం లారీ మాన్వి రాయచూర్ నుండి మరికల్ రైస్ మిల్లుకు తరలిస్తున్న ఏపీ 03 ఎక్స్ 0951, హుస్సేన్, లారి నీ పట్టుకుని సరైన ధ్రువ పత్రాలు లేనందున కృష్ణ పోలీస్ స్టేషన్ కు, తరలించిన చెక్ పోస్ట్ వెంకటేష్ పోలీసులు. ఇతర అక్రమంగా తరలిస్తే చర్యలు తీసుకుంటామని కృష్ణ ఎస్ఐ నవీద్ తెలిపారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తే చర్యలు : ఎస్ఐ

**వీపనగండ్ల,అక్టోబర్ 25 (జనం సాక్షి)**

వీపనగండ్ల మండల పరిధిలోని తూముకుంట వాగు నుండి ఎలాంటి అనుమతులు లేకుండా అర్ధరాత్రి వేళ వీపనగండ్ల, నాగర్లబండ తాండ గ్రామాలకు చెందిన నాలుగు ట్రాక్టర్ల ద్వారా ఇసుకను తరలిస్తుండగా పోలీసులు పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్సై కే.రాణి తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ట్రాక్టర్ యజమానులను హెచ్చరించారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌కు కఠిన చర్యలు : ఎస్సై కురుమూర్తి

**వెల్దండ అక్టోబర్ 24 (జనంసాక్షి) :**

వెల్దండ పోలీసు వారు ఎన్ఫోర్స్మెంట్ విధులలో భాగంగా వెల్దండ పోలీస్ స్టేషన్ ముందర నేషనల్ హైవే పై వాహనాలు తనిఖీ చేసి కోర్టు నందు ప్రవేశపెట్టగా గౌరవ జడ్జి జాడ కావ్య అతనికి ఒక రోజు సాధారణ జైలు శిక్ష 600/- రూపాయలు జరిమానా విధించినారని వెల్దండ ఎస్ఐ కురుమూర్తి తెలిపినారు.

## వాటర్ ట్యాంక్ పునర్నిర్మాణం కోసం వినతి



**వెల్దండ అక్టోబర్ 24 (జనంసాక్షి) :** వెల్దండ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఎదురుగా రామ్ నగర్ కాలనీలో 9000 లీటర్ల కెపాసిటీ గల వాటర్ ట్యాంక్ పూర్తి స్థాయిలో శిథిలావస్థకు చేరిందని రామ్ నగర్ కాలనీకి చెందిన యువకులు పంచాయతీ కార్యదర్శి గిరికి వినతి పత్రం అందజేశారు. అంతేకాకుండా కాలనీవాసులు పూర్తిగా శిథిలావస్థకు చేరినందున ఎప్పుడు కూలిపోతుందో అన్నట్లుగా చాలా భయాందోళనకు గురవుతున్నారు. మా విన్నపాన్ని గ్రామపంచాయతీ దృష్టిలోకి తీసుకెళ్లి తొందరగా వాటర్ ట్యాంక్ ని పునర్నిర్మాణం చేయవలసిందిగా కోరుతున్నట్లు పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాంనగర్ కాలనీ యువకులు సిరసనగండ్ల శేఖర్, జంగిలి విద్యాసాగర్, బిట్టి గోపాల్, మక్కపల్లి యాదగిరి, నాగిళ్ల శివరాజ్, కూన గిందీప్, వానరాశి శేఖర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా యువజన, క్రీడల అధికారిగా జి. రమేష్‌కు అదనపు బాధ్యతలు



**తూప్రాన్, అక్టోబర్ 23( జనం సాక్షి):** జిల్లాలో యువతలో నుంచి క్రీడల ద్వారా రాష్ట్రస్థాయి జాతీయ స్థాయి ప్రతిభ కనబరిచేలా చేస్తానని జిల్లా యువజన క్రీడల అధికారిగా బాధ్యతలు స్వీకరించిన రమేష్ తెలిపారు. జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు మెదక్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, తూప్రాన్‌లో ఫిజికల్ డైరెక్టర్‌గా విధులు నిర్వర్తిస్తున్న జి. రమేష్, గురువారం రోజున జిల్లా యువజన, క్రీడల అధికారిగా అదనపు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యా అధికారి డి. రాధా కిషన్, ఏఎంఓ సుదర్శన్ మూర్తి గార్లతో కలిసి రమేష్ కలెక్టర్‌ని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ, “జిల్లాలో యువతలో క్రీడాస్ఫూర్తి పెంపొందించి, క్రీడల ద్వారా రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరచేలా కృషి చేస్తాన”ని తెలిపారు.



## ఐఎఫ్‌టి యుయూనియన్ సమావేశం

**మల్దకల్ అక్టోబర్ 24 (జనంసాక్షి)**
మండల కేంద్రంలో శుక్రవారం గ్రామ పంచాయతీ వర్కర్స్ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఇఫ్టు (ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ ట్రేడ్ యూనియన్) రాష్ట్ర సహాయ కార్యదర్శి జమ్మిచేడు కార్తీక్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు ప్రతినెలా ఒకటో తేదీ జీతాలు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని,గ్రామపంచాయతీ వర్కర్లకు వేతనాలు పెంచాలని,పెండింగ్లో ఉన్నవెంటనే చెల్లించాలని,గ్రామపంచాయతీ వర్కర్లకు ప్రమాద బీమా 25 లక్షలు ఇవ్వాలని గ్రామపంచాయతీ వర్కర్లకు పనిబారం తగ్గించాలని కోరారు.పిడిఎస్ యుజిల్లా అధ్యక్షులు హోలింపాష,గ్రామ పంచాయతీ నాయకులు ఆంజనేయులు, ప్రవీణ్, వెంకటేష్,వీరన్న, రాముడు,గోవిందు,తిమన్న, ప్రవీణ్, సరోజ,రఫీ,కిరణ్, రంగన్న,తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తం : ఎస్సై




**ఉర్కొండ అక్టోబర్ 24, (జనం సాక్షి) :** సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఉర్కొండ ఎస్సై కృష్ణదేవ అన్నారు. శుక్రవారం రోజు మండలంలోని ఇప్పపాడు గ్రామంలో సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన నిర్వహించారు. సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ రోజురోజుకు సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయని, సైబర్ నేరాల పట్ల అవగాహన ఉంటే తప్ప వాటి నుంచి తప్పించు కోలేరన్నారు. ఉద్యోగాలు ఇప్పిస్తామని, లోన్ ఇప్పిస్తామని ఫోన్ చేసి సంప్రదిస్తే వాటిని నమ్మవద్దని సూచించారు. అపరిచితులకు బ్యాంక్ ఖాతా వివరాలు, ఏటీ,ఎం ఆధార్, పాన్ కార్డు ఇతర వివరాలు తెలుపవద్దని అన్నారు. సైబర్ మోసానికి గురైన బాధితులు 1930 టోల్ ఫ్రీ నెంబర్‌కు సంప్రదించి ఫిర్యాదు చేయవచ్చని వెల్లడించారు. పోలీస్ సిబ్బంది, గ్రామయువకులు, మహిళలు తదితరులు ఉన్నారు.

## కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కుల పంపిణీ

**- మండల తాహసిల్దార్ బి.అశోక్**

**కొండాపూర్ అక్టోబర్ 24 (జనం సాక్షి)**



కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం ఈ నెల 25న ఉదయం పది గంటలకు జిల్లా కేంద్రంలోని పోతిరెడ్డిపల్లి చౌరస్తా పిఎస్ఆర్ గార్డెన్‌లో కార్యక్రమానికి ఉంటుందని తహసిల్దార్ బి. అశోక్ తెలిపారు. మండల పరిధిలోని వివిధ గ్రామాల అర్హులైనటువంటి లబ్ధిదారులు హాజరుకా వాలని శుక్రవారం ఓ ప్రకటనలో మండల తహసిల్దార్ తెలిపారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా నియోజకవర్గ స్థానిక శాసనసభ్యులు చింతా ప్రభాకర్, తెలంగాణ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఇండస్ట్రియల్ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా ఉన్నతాధికారులు ప్రజాప్రతినిధులు, పాల్గొంటున్నారని తెలిపారు.

# పేదల సంక్షేమానికి బిజెపి ప్రభుత్వం పెద్దపీట

**- బిజేపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండారి శాంతి కుమార్**

**ఉర్కొండ అక్టోబర్ 24, (జనం సాక్షి)**
ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ ఒక్కటే ప్రజలకు నిజమైన సంక్షేమం, అభివృద్ధి చేయగలదని నమ్మకం ఉందని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారి శాంతి కుమార్ విలేకరుల సమావేశంలో తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలంలోని ఉరుకొండపేట శ్రీ అభయాంజనేయ స్వామిని దర్శించుకున్నారు. బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షునిగా ఎన్నికైన తర్వాత మొదటిసారి రావడంతో జిల్లా ఓబీసీ అధ్యక్షులు నిరంజన్ గౌడ్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. అనంతరం శాలువాల తో సన్మానించారు. ఈ సందర్భంగా శాంతి కుమార్ మాట్లాడుతూ త్వరలో జూబ్లీహిల్స్ నియో జకవర్గంలో బిజెపి అభ్యర్థి గెలుపు ఖాయమని బిజెపి పై ప్రజలకు విశ్వాసం ఉందని ఎగ్జిట్ పోల్ లో బిజెపి అభ్యర్థి గెలుస్తారని సర్వేలు చెబుతున్నా యని ఈ సందర్భంగా తెలియజేశారు. బిఆర్ఎస్ పార్టీ కుటుంబ కలహాలతో కలుషితమైందని ప్రజ లను మభ్య పెడుతుందని అవినీతి మచ్చ తొల గిపోలేదని, పార్లమెంటు ఎలక్షన్లలో బిజెపి పార్టీకి ఎనిమిది మంది ఎంపీలను పార్లమెంటుకు పంపిం చారని బిజెపి పట్ల ప్రజలు సుముఖంగా ఉన్నారని తెలిపారు. ఎన్నికలలో ప్రజలు ఓటు ద్వారా కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్తారని సందర్భంగా తెలియజేశారు. త్వరలో జరగబోయే స్థానిక ఎన్నికలలో బిజెపి అత్యధిక స్థానాలు కైవాసం చేసుకుంటుందని తెలియజేశారు.



**గడ్డం మహేందర్ కుటుంబాన్ని ఆదుకుంటాం**

ఉరుకొండ మండల కేంద్రానికి చెందిన బిజెపి ఎస్సీ మోర్చా మాజీ అధ్యక్షులు గడ్డం మహేందర్ గుండెపోటు తో వారం క్రితం మరణించడం జరిగింది. మహేందర్ కుటుంబాన్ని బిజేపి రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారి శాంతి కుమార్ పరామర్శిం చారు. మహేందర్ మరణం పట్ల తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ పార్టీపరంగా కుటుంబానికి సహాయ సహకారాలు అందిస్తామని మహేందర్ మరణం పార్టీకి తీరని లోటు అని పార్టీ కుటుంబానికి అండగా ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేశారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా ఓబీసీ అధ్యక్షులు నిరంజన్ గౌడ్, బిజెపి సీనియర్ నాయకులు ప్రతాపరెడ్డి, శ్యాం సుందర్ రెడ్డి, శేఖర్, దివాకర్ గౌడ్, అరవింద్ గౌడ్ , తడెం చిన్న,రాజశేఖర్, శివ, తిరుపతిరెడ్డి, రాజ నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# మోడల్ సోలార్ విలేజ్‌గా మరికల్ ఎంపిక

**నారాయణపేట జిల్లా బ్యూరో అక్టోబర్ 24 (జనం సాక్షి):**
సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన (పిఎం ఎస్‌జిఎంబివై పథకం కింద మోడల్ సోలార్ విలేజ్‌గా నారాయణపేట జిల్లాలోని మరికల్ ఎంపికైనట్లు జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. మోడల్ సోలార్ విలేజ్ – పిఎం ఎస్‌జి ఎంబివై– మోడల్ సోలార్ విలేజ్ స్కీమ్ జిల్లా స్థాయి కమిటీ సమావేశం శుక్రవారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన కలెక్టరేట్ కలెక్టర్‌చాంబర్లో జరిగింది. ఈ సమావేశంలో మరికల్ ను మోడల్ సోలార్ విలేజ్‌గా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ పథకం దేశంలోని ప్రతి జిల్లాలో ఒక మోడల్ సోలార్ గ్రామాన్ని సృష్టించడం లక్ష్యంగా పెట్టుకుందనీ, మార్గదర్శ కాల ప్రకారం, ఒక గ్రామం ఎంపికకు అర్హత పొందాలంటే 5000 కంటే ఎక్కువ జనాభా కలిగిన రెవెన్యూ గ్రామం (తాజా జనాభా లెక్కల ప్రకారం) అయి ఉండాలన్నారు.నారాయణపేట జిల్లాలో, ఎం ఎన్ ఆర్ ఇ మార్గదర్శకాల ప్రకారం 5000 కంటే ఎక్కువ జనాభా ఉన్న జిల్లాలోని 9 గ్రామాలు పోటీకి అర్హత పొందగా,పోటీ కాలం ముగిసిన అనంతరం అన్ని గ్రామాలలో మొత్తం పంపిణీ చేయబడిన సౌర సామర్థ్యాన్ని అంచనా వేసి అన్ని అభ్యర్థుల గ్రామాలలో మరికల్ గ్రామం, మండలం దాని సరిహద్దులలో గరిష్టంగా పంపిణీ చేయబడిన సౌర సామర్థ్యాన్ని సాధించడంతో జిల్లాలోని మోడల్ సోలార్ గ్రామం కింద మరికల్ ఎంపిక చేయబడిందని కలెక్టర్ వెల్లడించారు. మోడల్ సోలార్ విలేజ్ స్కీమ్ కింద ఎంపిక చేయబడిన మరికల్ గ్రామం, మండలాన్ని డి ఎం,టిగ్రేడ్కో, ఎస్ ఈ, టి జి ఎస్ పి డి ఈ ఎల్ తనిఖీ చేయాలనీ, మోడల్ సోలార్ విలేజ్ స్కీమ్ మార్గదర్శకాల ప్రకారం



గ్రామాన్ని సౌరశక్తితో కూడిన గ్రామంగా మార్చడానికి వివరణాత్మక ప్రాజెక్ట్ నివేదికను తయారు చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. డిపిఆర్ ఆమోదం పొందిన ఒక సంవత్సరం లోపు ప్రాజెక్టులు పూర్తిగా అమలు అయ్యేలా చూసుకోవడానికి జిల్లా స్థాయి కమిటీ క్రమం తప్పకుండా డిపిఆర్ అమలును పర్యవేక్షిస్తుందనీ ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్, డిప్యూటీ కలెక్టర్ శ్రీరామ్ ప్రణీత్, ఎల్ డి ఎం విజయ్ కుమార్, రెడ్ కో డీఎం మనోహర్ రెడ్డి, ట్రాన్స్ కో డి.ఈ. నరసింహ రెడ్డి, డిపిఓ సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్‌లో చేరిక

**- కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి**

**తిమ్మాజిపేట, అక్టోబర్ 24(జనంసాక్షి):** తిమ్మాజిపేట మండల పోతిరెడ్డిపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరికల పరంపర కొనసాగుతోంది. శుక్రవారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ శాసన సభ్యులు ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి వారందరికీ కాంగ్రెస్ కండువా కప్పి, పార్టీకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల ఆశలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి,పేద ప్రజల సంక్షేమం,మహిళా సాధికారత ఇవే మా ప్రధాన లక్ష్యాలు అని తెలిపారు. ఈ నమ్మకం కారణం గానే ప్రజలు ఇతర పార్టీలను విడిచి కాంగ్రెస్ వైపు వస్తున్నారని పేర్కొన్నారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడం కోసం కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు ప్రజల్లో ఉండి పనిచేయాలని సూచించారు. ప్రతి గ్రామంలో పార్టీ బలాన్ని పెంచి, కాంగ్రెస్ పతాకాన్ని ఎగురవేయాలని అన్నారు. ప్రజల సేవే మా రాజకీయ ధ్యేయం అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. అనంతరం గ్రామంలో బిసి(చాకలి)



కమ్యూనిటీ హాల్ కు భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రెసిడెంట్ వెంకట్ రామ్ రెడ్డి ,బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ మల్లయ్య గౌడ్ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువకార్యకర్తలు పాల్గొన్నారు.

# మెరుగైన వైద్య సేవలు అందించాలి

## జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్ నగర్ బ్యూరో 24 (జనం సాక్షి):** మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ప్రతిష్టాత్మకమైన ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి కి వచ్చే రోగుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా డాక్టర్ లు, వైద్య సిబ్బంది మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సందర్శించి ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి సూపరింటెండెంట్,అన్ని విభాగాల డాక్టర్ లతో సమావేశం నిర్వహించి విభాగాల వారీగా సుదీర్ఘంగా స్థమీక్షించారు. జిల్లా కేంద్రంలోని ఆసుపత్రికి చికిత్సకు చుట్టు పక్కల జిల్లాల నుండి కూడా రోగులు వస్తారని,డాక్టర్ లు అంకిత భావంతో వైద్య సేవలు అందించాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి లో ఇటీవల జరిగిన సంఘటనలు దొంగతనాలు,ఎస్.పి.ఎఫ్ సిబ్బంది పని తీరు,వైద్యులు,పారిశుధ్య సిబ్బంది హాజరు, పోస్ట్ మార్టం చేయకుండా పంపించి,తప్పు గ్రహించి మళ్లీ పోస్ట్ మార్టం చేయడం,సిబ్బంది రోగుల నుండి డబ్బులు వసూలు చేయడం తదితర విషయాలపై చర్చించారు.

ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో మళ్లీ ఇటువంటి సంఘటనలు జరుగకుండా అప్రమత్తంగా ఉంటూ రోగులకు సేవలు అందించాలని అన్నారు. వైద్య సిబ్బంది రోగుల నుండి ఫిర్యాదులు రాకుండా పారదర్శకంగా పనిచేస్తూ వైద్య సేవలు అందించాలని అన్నారు. ఆసుపత్రి లోని అన్ని విభాగాలు వారీగా సమీక్షించారు. గురుకుల పాఠశాలలు, కళాశాలలో బాలికలకు గైనిక్ సంబంధిత సమస్యలపై నెలకు ఒకసారి స్పెషలిస్ట్ డాక్టర్లు క్యాంపులు నిర్వహించాలని సూచించారు. అల్ట్రా సౌండ్,సి.టి.స్కాన్ ద్వారా పరీక్షల వివరాలు తెలుసుకున్నారు. పారిశుధ్య సిబ్బ ంది హాజరు 170 కి తక్కువ కాకుండా చూడాలని కలెక్టర్ స్పష్టం చేశారు. విధులకు రెగ్యులర్‌గా హాజరు కాని వారిపై చర్యలు తీసుకోవాలని అన్నారు. డాక్టర్ లు,వైద్య సిబ్బంది సకాలంలో విధులకు హాజరు కావాలని అన్నారు.కేటరాక్ట్ ఆపరేషన్ క్యాంపులు గురించి సమీక్షించారు. పి.హెచ్.సి.కి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి అనుసంధానంతో పని చేయాలని అన్నారు. పి.హెచ్.సి.లలో స్పెషలిస్ట్ డాక్టర్ ల సేవలు గురించి ఆరా తీశారు. ఎంత మంది రోగులు వస్తున్నారు. ఎన్ని సర్జరీ లు జరుగుతున్నాయి ఎంత మంది ఆరోగ్య శ్రీ ద్వారా చికిత్స అందించారు. తదితర విషయాలు సమీక్షించి ఆరోగ్య శ్రీ ద్వారా తక్కువ కేసులు చికిత్స తీసుకున్న విషయం గమనించి ఆరోగ్య శ్రీ ద్వారా ఎక్కువ మంది పేదలకు చికిత్స అందించేలా చూడాలని అన్నారు.

పాలమూరు రూరల్ మండలం రేగడి గడ్డ తండా ప్రాథమిక పాఠశాలలో టపాసులు కాల్చి గాయ పడి చికిత్స పొందుతున్న నలుగురు విద్యార్థులను పరామర్శించి వారిని అందుతున్న వైద్య చికిత్స గురించి డాక్టర్ లను అడిగే తెలుసుకున్నారు. వారికి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.రంగా అజ్మీరా పాల్గొన్నారు.

# పుణ్యక్షేత్రాల దర్శనంకు ఆర్టీసీ స్పెషల్ బస్సులు : డిపో మేనేజర్

**చిన్నశంకరంపేట అక్టోబర్ 24(జనం సాక్షి)**
మెదక్ ఆర్టీసీ డిపో నుండి కార్తీక మాసం సందర్భంగా స్పెషల్ బస్సులు ప్రత్యేక ప్యాకేజీ నందు ఏర్పాటు చేయడం జరిగిందని మెదక్ డిపో మేనేజర్ తెలిపారు. మెదక్ ఆర్టీసీ డిపో నుండి కార్తీక మాసం సందర్భంగా స్పెషల్ బస్సులు ప్రత్యేక ప్యాకేజీ నందు ఏర్పాటు చేయడం జరిగింది. ఎట్టి బస్సులు ప్రసిద్ధ శైవ క్షేత్రాలకు నడపడం జరుగుతుంది మెదక్ నుండి శ్రీశైలం వరకు డీలక్స్ బస్సు కు పెద్దలకు రానుపోను ఛార్జ్ 1300, పిల్లలకు 750 రూపాయలు మాత్రమే ఎక్స్ప్రెస్ బస్సు నాకు పెద్దలకు 1150 రూపాయలు మరియు పిల్లలకు 650 రూపాయలు తీసుకొని మెదక్ నుంచి శ్రీశైలం దర్శనం చేయించుకుని తిరిగి తీసుకురావడం జరుగుతుంది. మెదక్ నుండి వేములవాడ కొండగట్టు ధర్మపురి కాళేశ్వరం ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలకు డీలక్స్ బస్సు కు రాను పోను చార్జీ పెద్దలకు వెయ్యి రూపాయలు పిల్లలకు 600 ఎక్స్ప్రెస్ బస్సునకు పెద్దలకు 850 రూపాయలు పిల్లలకు 500 రూపాయలు మాత్రమే ఇట్టి అవకాశాన్ని మెదక్ పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలు వినియోగించుకోగలరని మనవి. మెదక్ నుంచి నాచారం, కొమరవెల్లి




యాదగిరిగుట్ట రమనేశ్వరం స్వర్ణ గిరికి కూడా ప్రతి శనివారం ఉదయం బస్సు బయలుదేరి సాయంత్రం కి తిరిగి చేరుకుంటుంది దీనికి పెద్దలకు గాను 600 పిల్లలకు 400 రూపాయల ఛార్జ్ చేయడంజరుగు తుంది. అంతేకాకుండా ఇంకా ఏమైనా ప్రత్యేకమైన రూట్లను తెలియజేసిన కూడా ఈ కార్తీక మాసం అవకాశాన్ని వినియోగించుకోగలరు.

# వైద్యులు సమయపాలన పాటించాలి

## ప్రజలకు మెరుగైన వైద్యం అందాలి

## పీహెచ్సీలలో మందులన్నీ అందుబాటులో ఉండాలి

## - జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ జిల్లా బ్యూరో, అక్టోబర్ 24 (జనం సాక్షి):**
వైద్యులు సమయపాలన పాటించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ వైద్యులకు సూచించారు. శుక్రవారం హవేలీ ఘనపూర్ మండలంలోని సర్దన గ్రామంలో ఉన్న పీహెచ్సీ ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. డాక్టర్ హాజరు పుస్తకాలను, మందులను పరిశీలించారు. రోగులతో మాట్లాడా రు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ వైద్యులందరూ తప్పకుండా సమయపాలన పాటించాలన్నారు. పేదలందరికీ ఉచిత నాణ్యమైన వైద్యం అందాలన్నారు. అందుబాటులో అన్ని రకాల మందులు కలిగి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో వైద్యులు తదితరులు ఉన్నారు.





## ఎమ్మెల్సీ కుమారుడి వివాహా వేడుకలో ప్రముఖులు

**అమీన్పూర్, అక్టోబర్ 24 (జనం సాక్షి)**
ఎమ్మెల్సీ డా. చిన్న మైల్ అంజిరెడ్డి కుమారుడు అనీష్ రెడ్డి వివాహం హైదరాబాదులోని హైటెక్స్‌లో శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ మేరకు నూతన వధూవరులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు , కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, మాజీ గవర్నర్లు బండారు దత్తాత్రేయ, విద్యాసాగర్ రావు , టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, రాష్ట్ర మంత్రులు వివేక్ వెంకటస్వామి, పొన్నం ప్రభాకర్, దామోదర రాజనర్సింహ, పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు తదితరులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు..

## మానవత్వం చాటుకున్న మైనంపల్లి రోహిత్ రావు



**మెదక్ జిల్లా బ్యూరో, అక్టోబర్ 24 (జనం సాక్షి):** మెదక్ పట్టణంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక మహిళకు తల, కాళ్లకు గాయాలు అయ్యాయి. అదే సమయంలో అక్కడగా వెళ్తున్న మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు తక్షణం తన కాన్వాయ్‌ను ఆపి, గాయపడిన మహిళకు నీరు తాగించి, వెంటనే తన వ్యక్తిగత కారులో ఆమెను ఆసుపత్రికి తరలించారు. మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావుకు ఈ తక్షణ స్పందనకు, మానవతా ధోరణికి స్థానికులు, ప్రత్యక్ష సాక్షులు అభినందనలు తెలిపారు.

## అమీన్పూర్‌లో సదర్ ఉత్సవాలు

**అమీన్పూర్, అక్టోబర్ 24 (జనం సాక్షి) :** యాదవులు ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే సదరు ఉత్సవాలు అమీన్పూర్ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యాదవులు దున్నపోతులను అందంగా అలంకరించి వివిధ విన్యాసాలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మున్సిపల్ మాజీ చైర్మన్ పాండురంగారెడ్డి మాట్లాడుతూ యాదవులు స్వతహాగా సేవాభావం కలిగి ఉంటారని.. సమాజంలో తమకంటూ ప్రత్యేకతను ఎల్లప్పుడూ చాటుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కృష్ణ, నాయకులు గోపాల్, కొల్లూరు యాదగిరి, దాసు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.





## నేటి నుంచి న్యాల్ కల్ మీదుగా బీదర్‌కు ఆర్టీసీ సేవలు

- నారాయణఖేడ్ డిపో ఆర్టీసీ సిఐ నర్సింలు

న్యాల్ కల్, అక్టోబర్ 24, (జనం సాక్షి): న్యాల్ కల్, డప్పుర్ గ్రామాల మీదుగా బీదర్ పట్టణానికి ఆర్టీసీ సేవలను తిరిగి కొనసాగిస్తున్నట్లు నారాయణఖేడ్ డిపో సిఐ నర్సింలు స్పష్టం చేశారు. శుక్రవారం ఆర్టీసీ సిబ్బందితో కలిసి బీదర్ - నారాయణఖేడ్ లకు రాకపోకలు సాగించేందుకు న్యాల్ కల్, వడ్డీ, శంషొల్లాపూర్, డప్పుర్, సుల్తాన్పూర్ గ్రామాల రోడ్డు మార్గాన్ని పరిశీలించారు. డప్పుర్ - వడ్డీ రోడ్డు పనులు అసంపూర్తిగా మిగలడం, రోడ్డుకి ఇరువైపులా పలుచోట్ల చెట్ల పొదలు, ముళ్ళ పొదలు, పలుచోట్ల రోడ్డు ఛిద్రమవ్వడంతో రాకపోకలు కొనసాగించడం కష్టతరంగా మారడంతో ఆ మార్గం ద్వార బీదర్ కు ఆర్టీసీ సేవలు కొనసాగించడం కష్టతరం అన్నారు. ఈ మేరకు పరిశీలించిన వివరాలను స్థానిక డిపో మేనేజర్ కు వివరించినట్లు సిఐ తెలిపారు. శనివారం ఉదయం 9 గంటల నుండి న్యాల్ కల్, డప్పుర్ మీదుగా బీదర్, నారాయణఖేడ్ కు ప్రయాణికులు రాకపోకలు కొనసాగించేలా ఆర్టీసీ సేవలను తిరిగి కొనసాగిస్తున్నట్లు స్పష్టం చేశారు. ప్రతిరోజు రెండు ట్రిప్పుల మేర ఆర్టీసీ సేవలు కొనసాగనున్నాయని సిఐ తెలిపారు. ఈ మేరకు న్యాల్ కల్ ఆర్టీసీ బస్టాండ్ ఆవరణను పరిశీలించారు. త్వరలోనే ఆర్టీసీ జిల్లా అధికారులు, సంబంధిత కాంట్రాక్టర్ తో చర్చించి అసంపూర్తిగా ఉన్న మరుగుదొడ్ల పనులను పూర్తిచేసేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

## శబరిమల పాదయాత్ర ప్రారంభం



అమీన్పూర్, అక్టోబర్ 24 (జనం సాక్షి) : అమీన్పూర్ పట్టణానికి చెందిన తుమ్మల దేవేందర్ రెడ్డి, నాగరాజు గౌడ్ ఆధ్వర్యం లో బిహెచ్ఇఎల్ అయ్యప్ప స్వామి దేవాలయం నుండి శబరిమల అయ్యప్ప దేవాలయం వరకు తలపెట్టిన మహా పాదయాత్రను శుక్రవారం అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి ప్రారంభించారు. గురు స్వామి గూడెం మధుసూదన్ రెడ్డి హాజరైన సీనియర్ నాయకులు దాసు యాదవ్, నల్ల మాధవరెడ్డి, కొండకళ్ళ శ్రీనివాస్, మహేందర్ రెడ్డి, అంజి, అయ్యప్ప స్వామి భక్తులు పాల్గొన్నారు.

## బొంగురం మోహన్ రెడ్డి మృతి తీరని లోటు

- చేర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నల్లనాగుల శ్వేత-వెంకన్న

చేర్యాల (జనంసాక్షి) అక్టోబర్ 24 : కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బొంగురం మోహన్ రెడ్డి మృతి పార్టీకి, ప్రజానీకానికి తీరని లోటని చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ నల్లనాగుల శ్వేత వెంకటాచారి అన్నారు. శుక్రవారం పెద్దరాజుపేట గ్రామంలోని మృతుని ఇంటి వద్దకు వెళ్లి పార్థివ దేహంపై పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ శ్వేతా-వెంకన్న మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ కోసం నిజాయితీ గల కార్యకర్తగా పనిచేశారని ఆయన సేవలను గుర్తు చేశారు. ఆ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని బరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొమ్ము రవి, కాంగ్రెస్ మండల నాయకులు ముస్త్యాల యాదగిరి, తెట్టెబావి డేవిడ్, నాగ శేఖర్, నీలం సన్నీ పాల్గొన్నారు.



# పంపులు పని చేయకపోవడంతో నీటి సరఫరాకు అంతరాయం

- మిషన్ భగీరథ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పల్లవి



మెదక్, అక్టోబర్ 24 (జనం సాక్షి): పంపులు పని చేయకపోవడంతో మిషన్ భగీరథ నీటికి అంతరాయం ఏర్పడిందని మిషన్ భగీరథ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మిషన్ భగీరథ పల్లవి తెలిపారు. హవేలి ఘనపూర్ మండలం జక్కన్నపేట పంపింగ్ స్టేషన్ ను ఉమ్మడి మండల మిషన్ భగీరథ డీ.ఇ కె. పల్లవి శుక్రవారం సందర్శిం చారు. ఈ సందర్భంగా ఉమ్మడి మండల మిషన్ భగీరథ డీ.ఇ కె. పల్లవి మాట్లాడుతూ హవేలీ ఘన్‌పూర్ మండలంలోని 32 గ్రామాలకు, అలాగే మెదక్ మండలంలోని 2 గ్రామాలకు జక్కనపేట్ ఐపీఎస్ (ఇంటర్మీడియట్ పంపింగ్ స్టేషన్) నుండి మిషన్ భగీరథ ద్వారా తాగునీటి సరఫరా జరుగుతోందని అయితే, జక్కనపేట్ పంపింగ్ స్టేషన్‌లోని రెండు పంపులు పనిచేయకపోవడంతో, వాటి మరమ్మత్తుల కోసం 3 నుండి 4 రోజులు పంపింగ్ నిలిపివేయడం జరిగిందని తెలిపారు. మరమ్మతు పనులు పూర్తయ్యే వరకు స్థానిక నీటి వనరులను వినియోగించుకోవాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎ.ఇ రజిత, మిషన్ భగీరథ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన అంబేద్కర్ ప్రీమియర్ లీగ్ సీజన్ 2



వీపనగండ్ల అక్టోబర్ 24 (జనం సాక్షి) : వీపనగండ్ల మండల కేంద్రంలో దీపావళి పండుగ, గంగమ్మ జాతర సందర్భంగా ప్రతి సంవత్సరం నిర్వహించిన అంబేద్కర్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ సీజన్ 2 విజయవంతంగా ముగిసింది అని, నిర్వాహకులు తెలిపారు. గత 5 రోజులుగా నిర్వహిస్తున్న టోర్నమెంటులో ఫైనల్ మ్యాచ్ లో వి.ఎం.ఆర్, ఆర్.ఎస్.కె జట్లు తలపడగా చివరకు వీ.ఎం.ఆర్ మొదటి బహుమతి కైవసం చేసుకున్నారు. గురువారం సాయంత్రం విజేతలకు బహుమతులను వివిధ రాజకీయ ప్రజాసంఘాల నాయకులు అందజేశారు. ప్రథమ బహుమతి జట్టుకు 15 వేల నగదుతో పాటు, షీల్డ్ అందుకున్నారు. ద్వితీయ బహుమతి ఆర్.ఎస్.కె జట్టుకు 10 వేల రూపాయల నగదుతో పాటు షీల్డ్ అందుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడతాయని ప్రతి ఒక్కరు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని తెలిపారు. యువకులు సమిష్టి కృషితో అంబేద్కర్ ప్రీమియర్ లీగ్ రెండవ సీజన్‌ను విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులను నాయకులు అభినందించారు. అంబేద్కర్ ప్రీమియర్ లీగ్‌కు సహకరించిన దాతలను నిర్వాహకులు ఘనంగా శాలువతో సన్మానించారు. మ్యాన్ ఆఫ్ ది సిరీస్ సిరీస్, బెస్ట్ బౌలర్‌గా శ్రీరామ్, బెస్ట్ బ్యాట్ మాన్ గా నరేందర్ ఎంపికయ్యారు. కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు కరుణాకర్ రెడ్డి, యాదయ్య యాదవ్, డి. కృష్ణయ్య, దయ్యపు రాధాకృష్ణ, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## హాజరు శాతం ఉంటేనే హాల్ టికెట్స్

- డిఐఈఓ ఎర్ర అంజయ్య

వీపనగండ్ల, అక్టోబర్ 25 (జనం సాక్షి) : వీపనగండ్ల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను డిఐఈఓ ఎర్ర అంజయ్య సందర్శించారు. జూనియర్ కళాశాలలో విద్యార్థుల హాజరు పట్టికలను, ఉపాధ్యాయుల హాజరు పట్టికలను పరిశీలించారు. విద్యార్థులకు ప్రయోగా త్మకంగా సులభ పద్ధతిలో బోధించాలని సలహా ఇచ్చారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లా డుతూ వార్షిక పరీక్షలకు సన్నద్ధం కావాలని, సమయాన్ని వృధా చేయకుండా ప్రణాళిక ప్రకారం పాఠ్యాంశాలను చదవాలని, ముఖ్యమైన అంశాలను ఎన్నుకొని చదవాలని అన్నారు. ఇంటర్మీడి యట్ బోర్డు సూచించిన ప్రకారం హాజరు శాతం ఉండాలని విద్యార్థులకు హాల్ టికెట్స్ మంజూరు చేస్తారని అన్నారు.

# అధికారులు సమన్వయంతో పనిచేయాలి

మెదక్‌ను ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దాలి
అధికారుల సమీక్షలో ఎమ్మెల్యే డాక్టర్ మైనపల్లి రోహిత్ రావు
అధికారులు ప్రజల పట్ల బాధ్యతతో వ్యవహరించాలి
జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్




మెదక్ జిల్లా బ్యూరో, అక్టోబర్ 24 (జనం సాక్షి): ప్రజలకు ఇబ్బందులు లేకుండా అధికారులు సమన్వయంతో పనిచేసి మెదక్ ను ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దాలని మెదక్ ఎమ్మెల్యే మైనపల్లి రోహిత్ రావు అన్నారు. శుక్రవారం కలెక్టర్ సమీకృత కార్యాలయం లోని సమావేశ మందిరంలో మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు, కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్, వైద్య ఆరోగ్య, విద్య, పంచాయతీ, పంచాయతీరాజ్, నీటిపారుదల, వ్యవసాయ, పౌరసరఫర, శ్రీ సంక్షేమ, పారిశ్రామిక, ఎస్సీ ఎస్టీ బీసీ అభివృద్ధి శాఖల, గృహ నిర్మాణ, విద్యుత్, మున్సిపాలిటీ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనాంపల్లి రోహిత్ రావ్ మాట్లాడుతూ ప్రజలు ఇబ్బంది పడకుండా అధికారులు సమన్వయంతో పని చేయాల న్నారు. నియోజకవర్గంలో పెండింగ్లో ఉన్న పనులన్నీ పూర్తి చేయాలన్నారు. మెదక్ నియోజకవర్గాన్ని రాష్ట్రంలో ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడానికి తన వంతు ప్రయత్నం చేస్తున్నాను అన్నారు. నూతన పిహెచ్సి, సబ్ సెంటర్ల నిర్మాణం జరగాలన్నారు. రామాయంపేట హాస్పిటల్ కు నూతన డయాలసిస్ సెంటర్ ను ఏర్పాటు కు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. కొత్తపల్లి బ్రిడ్జి, శంకరంపేట్.. మెదక్ రోడ్ పెండింగ్ పనులు పూర్తి చేయాలన్నారు. దూప్ సింగ్ తండా ఏడుపాయల రోడ్డు, ఏడుపాయల్లో మరుగుదొడ్ల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఇటీవల వర్షాలకు దెబ్బతిన్న పాపన్నపేట్ ,కొత్తపల్లి కాలువల మరమ్మతులు చేయాలని రాయినపల్లి, కొంటూరులలో నిర్మాణాలు చేపట్టాలన్నారు. ధాన్యం కొనుగోలు ను మరింత వేగవంతం చేసి రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు ధాన్యం కొనుగోలుకు అన్ని రకాల ఏర్పాట్లు చేశామన్నారు. లోడింగ్ అన్లోడింగ్ కు వాహనాలు సిద్ధం చేశామని, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ అధికారులు ప్రజలతో బాధ్యతగా వ్యవహరించి వారి సమస్యలు పరిష్కరించాలన్నారు.పాత పనులు త్వరగా పూర్తి చేసి,నూతన పనులు ఎమైన ఉంటే ప్రణాళికలు చేసి పంపాలన్నారు. అధికారులు పంపిన ప్రణాళికలు ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు.నిజమైన లబ్దిదారులకే ప్రభుత్వ పథకాలు అందించాలన్నారు. జిల్లాలో ఉన్న పెండింగ్ పనులన్నీ పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.